



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 5 సంచిక: 33, పేజీలు - 08

సోమవారం, జులై 7, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# గ్లోబల్ సౌత్ వివక్షకు గురైంది

## - ఐరాస, డబ్ల్యూటీఓలో సంస్కరణలు రావాలన్న మోదీ

- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం
- ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
- ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
- మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా




**రియో డి జనీరో / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు, అవి ఆధునిక రోజుల్లో తలెత్తుతున్న సవాళ్లకు సరిపోవని అన్నారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో శాంతి, భద్రత, గ్లోబల్ గవర్నెన్స్ సంస్కరణలపై ప్లీనరీ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. బ్రిక్స్ దేశాల నాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. 'గత శతాబ్దంలో ఏర్పడిన ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థలు కాలం చెల్లిన స్వభావాన్ని కలిగి ఉన్నాయి. ఎన్నో సంఘర్షణలు, మహమ్మారి నుండి ఆర్థిక సంక్షోభాలు, సైబర్ ముప్పుల వరకు సమకాలీన ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అవి విఫలమవుతున్నాయి. 20వ శతాబ్దంలో ఏర్పడిన ప్రపంచ సంస్థలు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోలేకపోతున్నాయి. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఘర్షణలు, మహమ్మారులు, ఆర్థిక సంక్షోభాలు లేదా సైబర్‌స్పేస్‌లో కొత్తగా ఎదురవుతున్న సవాళ్లు ఏవైనా, వీటి వద్ద పరిష్కారం లేదు" అని సమ్మిట్‌లో మోదీ అన్నారు.

**- గ్లోబల్ సౌత్ వెనుకబడిపోయిందన్న మోదీ**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్లోబల్ సౌత్ ఎదుర్కొంటున్న నిర్లక్ష్యాన్ని హైలైట్ చేశారు. "గ్లోబల్ సౌత్ తరచుగా డబుల్ స్టాండర్డ్స్ కు గురైంది. అభివృద్ధి, వనరుల పంపిణీ లేదా భద్రత సంబంధిత సమస్యల గురించి గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. వాతావరణ ఆర్థిక సహాయం, స్థిరమైన అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వంటి సమస్యలపై,

2లో..

## మాజీ సీజేఐ చంద్రచూడ్ బంగ్లాను

# ఖాళీ చేపించండి

## - కేంద్రానికి సుప్రీంకోర్టు లేఖ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డివై చంద్రచూడ్ పదవీ విరమణ చేసి 8 నెలల తర్వాత కూడా కృష్ణ మీనన్ మార్గ్ లోని బంగ్లా నంబర్ 5లో నివాసం ఉంటున్నారు. అయితే మాజీ సీజేఐ చంద్రచూడ్ వెంటనే ఆ బంగ్లా ఖాళీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు అడ్మినిస్ట్రేషన్ కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకి లేఖ రాసింది. నవంబర్ 2022 నుంచి నవంబర్ 2024 వరకు 50వ సీజేఐగా జస్టిస్ చంద్రచూడ్ సేవలు అందించారు. పదవీ విరమణ చేసి నెలలు గడుస్తున్నా కూడా ఆ బంగ్లాలోనే ఆయన నివాసం ఉంటున్నారు. ఆయన తర్వాత వచ్చిన ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, ప్రస్తుత సీజేఐ భూషణ్ ఆర్ గవాయి ఆ బంగ్లాలోకి మారడానికి

2లో..

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

- ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ
- మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల

2లో..

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకు కరవు

### - యూరియా కొరతపై విచారణ జరపాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి

2లో..

## కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే

# తుంగభద్ర పరిస్థితి

## - శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించిన గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** భారీ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన గేట్ల నిపుణుడు, రిటైర్డ్ ఇంజినీర్, సాంకేతిక సలహాదారుడు కన్నయ్య నాయుడు ఆదివారం శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. ఆనకట్ట రేడియల్ క్రస్ట్ గేట్ల పరిస్థితిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పదో నంబర్ గేట్ వద్ద లీకేజీ అవుతుండడంతో పరిశీలించారు. గేటు నుంచి నీటి లీకేజీ 10 శాతం కంటే తక్కువగా ఉందని, దాని వల్ల ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు.

**- ఐదేళ్లలోపు క్రస్ట్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాలి**

కానీ మరో ఐదేళ్ల లోపు రేడియల్ క్రస్ట్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుంగభద్ర పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ఆనకట్ట నుంచి 60 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని, దాని వల్ల శ్రీశైలం ఆనకట్టకు ప్రమాదం లేదన్నారు.

**- ఏపీలో అక్కడ వర్షాలు**

ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ వివరాలు తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈశాన్య ఆరేబియా సముద్రం నుంచి బెంగాల్ ఉత్తర భాగాలతో పాటు పలు రాష్ట్రాల మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. సముద్రమట్టానికి సగటున 3.1 కిలోమీటర్ల ఎత్తువరకు విస్తరించి..

2లో..

# హైదరాబాద్‌లోని ఆ బోర్డును ఏపీకి తరలించండి

## - కేంద్రానికి చంద్రబాబు లేఖ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ఎఫ్డీబీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు చంద్రబాబు లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. 2006లో హైదరాబాద్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి మత్స్య అభివృద్ధి కార్యకాలాపాలకు అవకాశం ఇచ్చారని చంద్రబాబు లేఖలో వివరించారు. అయితే ఇప్పుడు ఈ బోర్డును ఏపీ రాజధాని అమరావతికి తరలించాలని చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలన్న చంద్రబాబు అందుకు గల కారణాలను లేఖలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ ఆక్వా, మత్స్య ఉత్పత్తులలో ఏపీదే కీలకమైన వాటా అని చంద్రబాబు వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలని చంద్రబాబు కోరారు. దేశ ఆక్వారంగానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం



వహిస్తోందని ఏపీలో సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏపీలో రొయ్యల పరిశ్రమ కూడా అభివృద్ధి

2లో..

## సిగాచీ పేలుడు ఘటన

# 43కి చేరిన మృతులు

### - ఆచూకీ లభించని 7 మంది



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన అగ్ని ప్రమాదం మృతుల సంఖ్య 43 కి చేరింది. సోమవారం నాడు సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఓ మృతదేహం గుర్తించగా, మరో ఇద్దరి శరీర అవశేషాలు గుర్తించారు. ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జితేందర్ అనే వ్యక్తితో పాటు మరో వ్యక్తి మృతిచెందారు. దాంతో సిగాచి పరిశ్రమ పేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య 43 కు పెరిగింది.

2లో..

## సర్కార్ స్పందించకపోతే రైతులతో

# వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం

## - హరీష్ రావు హెచ్చరిక




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కన్నెపల్లి పంప్ హౌజ్, కల్వకుర్తి ప్రాజెక్టుల వద్ద మోటర్లు ఆన్ చేయకపోతే కేసీఆర్ నాయకత్వంలో వేలాదిమంది రైతులతో ప్రాజెక్టు వద్దకి వెళ్లి మోటర్లు ఆన్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. పొరుగున కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మంచి వర్షాలు పడుతున్నా తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రైతులు విత్తనాలు వేసే పరిస్థితి లేదు. విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేదన్నారు.

**- చెక్ డ్యాములు నింపకుండా చోద్యం చూస్తున్న ప్రభుత్వం**

తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. 'భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాగునీటికే కాదు పలు జిల్లాల్లో త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో వర్షాలు కురవడం వల్ల కృష్ణ, గోదావరి నదుల్లో మే నెలలోనే వరదలు వచ్చాయి. రిజర్వాయర్లు , చెరువులు, చెక్ డ్యాములు నింపుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తున్నది.

2లో..

## దలైలామా భారత్‌లో

# ఉండడం మా అదృష్టం

### - కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



2లో..

## ఎద్దును ఢీకొట్టిన

# వందే భారత్ ఎక్స్ ప్రెస్

### - తృటిలో తప్పిన ప్రమాదం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహబూబాబాద్ జిల్లాలో ప్రయాణిస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు త్రుటిలో ఒక పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ దిశగా వేగంగా దూసుకొస్తున్న

2లో..

# గ్లోబల్ సౌత్ వివక్షకు గురైంది

గ్లోబల్ సౌత్ తరచుగా కేవలం గుర్తుగా మాత్రమే మిగిలిపోయింది" అని అన్నారు. సమగ్రమైన, బహుళ అవసరాన్ని నొక్కి చెబుతూ ఇలా అన్నారు, "నేడు, ప్రపంచానికి కొత్త, బహుళ, సమగ్ర ప్రపంచ క్రమం ఉండాలి. ఇది ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలతో ప్రారంభం కావాలి. సంస్కరణలు కేవలం సాంకేతికంగా ఉండకూడదు, ప్రభావం కూడా కనిపించాలి. నిర్ణయం తీసుకోవడంలో మూడింట రెండు వంతుల మందికి ప్రాతినిధ్యం లేదన్నారు. ప్రధాని మోదీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించే దేశాలు ఈ కీలక వేదికల నుంచి మినహాయించారని పేర్కొన్నారు. "20వ శతాబ్దంలో ఏర్పడిన ప్రపంచ సంస్థలలో మానవాళిలో మూడింట రెండు వంతుల మందికి తగిన ప్రాతినిధ్యం లేదు. నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సహకారం అందించే దేశాలకు నిర్ణయం తీసుకునే జాబితాలో చోటు దక్కలేదు. కేవలం ప్రాతినిధ్యం ప్రశ్న మాత్రమే కాదు, విశ్వసనీయత, ప్రభావశీలతకు సంబంధించిన ప్రశ్న. గ్లోబల్ సౌత్ లేకుండా, ఈ సంస్థలు సిమ్ కార్డ్ ఉన్న మొబైల్ లాగా ఉన్నాయి కానీ నెట్‌వర్క్ లేదు" అని ఎద్దేవా చేశారు.

### - టైప్‌రైటర్లతో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను వాడలేం: ప్రధాని మోదీ

మార్పు అత్యవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు. "ఏఐ యుగంలో, సాంకేతికత ప్రతి వారం అప్‌డేట్ అవుతున్నప్పుడు, 80 సంవత్సరాలలో ఒక్కసారైనా గ్లోబల్ సంస్థ అప్‌డేట్ కాకపోవడం ఆమోదయోగ్యం కాదు. 21 శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20 శతాబ్దపు టైప్‌రైటర్ అమలు చేయలేదు." బ్రిక్స్ అనుకూలతను హైలైట్ చేశారు. "బ్రిక్స్ విస్తరణ, కొత్త స్నేహితుల చేరిక బ్రిక్స్ అనేది కాలానికి అనుగుణంగా మారగల ఒక సంస్థ అని నిరూపిస్తుంది. ఇప్పుడు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ, అభివృద్ధి బ్యాంకులు వంటి సంస్థలలో సంస్కరణల కోసం అదే సంకల్పం చూపించాలి" అన్నారు. జులై 6, 7 జూలై తేదీల్లో బ్రెజిల్‌లో జరుగుతున్న 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా దేశాల నాయకులతో పాటు కొత్త సభ్యులు ఈజిప్ట్, యూఏఈ, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా దేశాల నాయకులు పాల్గొన్నారు.

### - బ్రిక్స్ కుటుంబ చిత్రం

ప్రధాన మంత్రి మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇతర నాయకులు రియో డి జనీరోలోని మ్యూజియం ఆఫ్ మోడర్న్ ఆర్ట్‌లో బ్రిక్స్ ఫ్యామిలీ ఫోటో సెషన్‌లో పాల్గొన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్ లో ఈ బృందం "ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి, సాధారణ విలువలను ప్రోత్సహించడానికి సామూహిక నిబద్ధత"ను ధృవీకరించింది అన్నారు. ఆన్‌లైన్‌లో ఈ క్షణాన్ని పంచుకుంటూ, ప్రధాని మోదీ ఎక్స్ లో ఇలా రాశారు, "బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన సమ్మిట్‌లో బ్రిక్స్ సహచరులతో కలిసి సహకారం, ఉమ్మడి వృద్ధికి మా నిబద్ధతను చాటుకుంటున్నాం. మరింత సమగ్రమైన, సమానమైన ప్రపంచ భవిష్యత్తును రూపొందించడానికి బ్రిక్స్ సామర్థ్యాన్ని కలిగి ఉంది."అంతకుముందు, మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసాతో సమావేశమయ్యారు. సమ్మిట్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు అధ్యక్షుడు లులాకు కృతజ్ఞతలు తెలిపారు. "నా స్నేహితుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామఫోసాతో సమావేశం జరిగింది" అని తెలిపారు. "ఈ సంవత్సరం రియో డి జనీరోలో బ్రిక్స్ సమ్మిట్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు అధ్యక్షుడు లులాకు కృతజ్ఞతలు. బ్రిక్స్ ఆర్థిక సహకారం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తిగా ఉంది." బ్రిక్స్ సమ్మిట్‌లో, శాంతి, భద్రత, కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక విషయాలతో సహా కీలకమైన ప్రపంచ సమస్యలపై ప్రధాన మంత్రి మోదీ తన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది.?

# మాజీ సీజేఐ చంద్రచూడ్ బంగ్లాను ఖాళీ చేపించండి

నిరాకరించారు. గతంలో తమకు కేటాయించిన నివాసాలలోనే ఉండాలని వారు నిర్ణయించుకున్నారు.

### - మే 31న ముగిసిన గడువు

జూలై 1 లేఖలో జస్టిస్ చంద్రచూడ్ కు ఇచ్చిన పొడిగించిన అనుమతి మే 31, 2025న ముగిసింది. దాంతో 2022 నిబంధనల నియమం 3బీ ప్రకారం ఆరు నెలల గ్రేస్ పీరియడ్ కూడా మే 10న ముగిసిందని లేఖలో కేంద్రానకి సుప్రీంకోర్టు అధికారులు తెలిపారు. ఈ నివాసం, టైప్ VIII బంగ్లా, అధికారికంగా సిట్టింగ్ సీజేఐ కోసం కేటాయిస్తుంటారు. మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ సైతం బంగ్లా ఖాళీ చేయడంలో తన ఆలస్యాన్ని అంగీకరించారు. అందుకు వ్యక్తిగత కారణాలు ఉన్నాయని తెలిపారు. వీటిని సుప్రీంకోర్టు అడ్మినిస్ట్రేషన్ కు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తనకు అద్దె నివాసం కేటాయించిందని, కానీ మారడానికి ముందు అవసరమైన మరమ్మతులు, డెవలప్ మెంట్ పనుల పూర్తి కోసం ఎదురు చూస్తున్నానని చంద్రచూడ్ స్పష్టం చేశారు. తుగ్లక్ రోడ్డులోని బంగ్లా నంబర్ 14 కేటాయించారని తెలిసిందే. అధికారంలో (హోదాలో) ఉన్న పదవితో సంబంధం లేకుండా, సమానమైన ప్రభుత్వ వనరుల కేటాయింపు కుదరదని బలోపేతం చేస్తూ, అత్యున్నత స్థాయిలో సైతం గృహ నిబంధనలను అమలు చేయడానికి కేంద్రానికి సమాచారం ఇచ్చారు.

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో ఎరువులకు కరవు

ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు.మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దలైలామా భారత్‌లో ఉండడం మా అదృష్టం

షిమ్లా (ప్రశ్న న్యూస్) టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. 'ఆర్యభూమి'గా భావించే మన దేశంలో ఆయన ఉండటం మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ..

ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. నా శ???? మేరకు జీవులకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం" అని తెలిపారు. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటి శక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుంగభద్ర పరిస్థితి

ఆపై ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉందని పేర్కొంది.

### - తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

ఏపీలో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరిసీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. మిగతా జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడ్డాయి. భారత వాతావరణ శాఖ తాజా బులిటెన్ ప్రకారం మరో ఏడు రోజులపాటు కూడా ఆంధ్రప్రదేశ్లో వర్షాలు పడే అవకాశం ఉంది.

### - పెరుగుతున్న కృష్ణా నదిలో వరద ప్రవాహం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం రోజురోజుకూ ఉద్ధృతమవుతోంది. ఈ పరిణామం జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి దాదాపు 1,35,00 క్యూసెక్కుల వరద చేరుకుంటోంది.

### - నిండుతున్న శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ఆదివారం మధ్యాహ్నం నాటికి అది 878.40 అడుగులకు చేరుకుంది. శనివారంతో పోలిస్తే (873.90 అడుగులు) ఒక్క రోజు వ్యవధిలోనే దాదాపు ఐదు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. ఇదే స్థాయిలో వరద ప్రవాహం కొనసాగితే, మరో 24 గంటల్లో శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 179.89 టీఎంసీలకు చేరింది. ప్రాజెక్టు నుంచి అవుట్‌ఫ్లో 67,399 క్యూసెక్కులుగా నమోదైంది.

### - అధికారుల హెచ్చరికలు

ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, కృష్ణా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. నదిలోకి వెళ్లడం లేదా నది పరిసర ప్రాంతాలకు వెళ్లడం సురక్షితం కాదని సూచిస్తున్నారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం ఉండటంతో నీటి విడుదలను మరింత పెంచే అవకాశం ఉంది.

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

చెందుతున్న విషయాన్ని చంద్రబాబు లేఖలో వివరించారు. మొత్తంగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏపీలో ఏర్పాటు చేయడానికి అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు రాసిన లేఖలో చంద్రబాబు కొన్ని లెక్కలు కూడా ప్రస్తావించారు. దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 29.1 శాతం ఉందని చంద్రబాబు కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే మత్స్య రంగం ద్వారా ఏపీలోని 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారతదేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీ వాటా 32 శాతంగా ఉందని దీని విలువ రూ.19,420 కోట్లుగా వివరించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని మత్స్య అభివృద్ధి సంస్థలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో చంద్రబాబు వివరించారు. మరోవైపు ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా సాగుకు కేంద్రంగా ఉన్నా, పరిశోధన కేంద్రం, సాంకేతిక నిపుణులు లేరని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు అవకాశం లేకుండా పోయిందని.. ఈ నేపథ్యంలో ఏపీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు చంద్రబాబు లేఖ రాశారు.

# ఎద్దును ఢీకొట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్

ఈ ప్రీమియం రైలు, తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అప్ లైన్ వద్ద ఒక ఎద్దును ఢీకొట్టింది. ఈ అనూహ్య ఘటనతో రైలు కొన్ని నిమిషాల పాటు అక్కడే నిలిచిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే సిబ్బంది అత్యంత వేగంగా స్పందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, పట్టాలపై పడి ఉన్న ఎద్దు కళేబరాన్ని తొలగించి, రైలు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేశారు. ఈ ప్రమాదంలో రైలు ఇంజన్ ముందు భాగంలో ఉండే క్యాటిల్ గార్డ్ (పశువుల నుండి రక్షణ కవచం) విరిగింది. డోర్నకల్ ఆర్పీఎఫ్ ఎస్ ఐ సుభాని సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. రైలు పట్టాల సమీపంలోకి పశువులను తీసుకురావద్దని స్థానిక రైతులకు ఆయన ప్రత్యేకంగా సూచించారు. రైల్వే ట్రాక్‌ల వెంట పశువుల సంచారం వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్లకు పెద్ద సవాలుగా మారింది. ఇవి రైలుకు నష్టం కలిగించడమే కాకుండా, ప్రమాదాలకు దారితీసి ప్రయాణికుల భద్రతకు ముప్పుగా పరిణమిస్తాయి.

# సిగాచీ పేలుడు ఘటన 43కి చేరిన మృతులు

ఆచూకీ దొరకని 9 మందిలో ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. దాంతో ఇంకా ఆచూకీ లభించని వారు ఏడు మంది ఉన్నారు. ప్రమాదం జరిగి ఆరు రోజులు గడిచిన శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి చేయలేదు. ఆదివారం ఏడో రోజు శివాజీ పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### - సీఎస్ నేతృత్వంలో హైలెవెల్ విచారణ కమిటీ

సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ పాశమైలారంలో సిగాచీ కంపెనీ ప్రమాద స్థలాన్ని పలుమార్లు పరిశీలించింది. ఈ ప్రమాదంపై కమిటీ సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపింది. టెక్నాలజీని ఉపయోగించి డీఎన్ఏ టెస్టుల ద్వారా ప్రతీ మృతదేహాన్ని గుర్తించి వారి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ఏపీ, తెలంగాణతో పాటు యూపీ, ఒడిశా, బిహార్ రాష్ట్రాలకు చెందిన వారు ప్రాణాలు కోల్పోయారు. వారం రోజులు గడుస్తున్నా తమ వారి ఆచూకీ తెలియకపోవడంతో కార్మికుల కుటుంబసభ్యులు హాస్పిటల్ మార్చురీకి, ధ్రువ ఆసుపత్రికి తిరుగుతున్నారు. మరికొందరు శిథిలాల కింద తమ వారు ఉంటారని సిగాచీ పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్న చోట కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొన్ని మృతదేహాలకు డీఎన్ఏ నిర్వహించి గుర్తించిన తరువాత అధికారులు వారి కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

### - మృతుల కుటుంబాలకు పరిహారం..

సిగాచీ కంపెనీలో జూన్ 30న భారీ విషాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం సిగాచీ కంపెనీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి ఒక్కో కుటుంబానికి రూ. 1 కోటి పరిహారం ఇప్పిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తక్షణ సాయం కింద మృతుల కుటుంబాలకు రూ.1 లక్ష, గాయపడిన వారికి రూ.50 వేలు అందిస్తామని చెప్పారు. జులై 1న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సిహ పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమకు వెళ్లి పరిశీలించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 24 గంటలు గడిచినా కంపెనీ నుంచి ఎవరూ రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్టీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### - 3 నెలలపాటు కార్యకలాపాలు బంద్

మృతుల కుటుంబాలకు సిగాచీ యాజమాన్యం జులై 2న రూ.1 కోటి పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి వైద్య సాయం అందిస్తామన్న యాజమాన్యం అన్ని రకాల క్లెయిమ్స్ చేసేందుకు వారికి అవకాశం కల్పిస్తామని చెప్పింది.

ఈ మేరకు స్టాక్ మార్కెట్ కు రాసిన లేఖలో సిగాచీ యాజమాన్యం పేర్కొంది. 3 నెలల వరకు తమ ప్లాంట్‌లో కార్యకలాపాలు నిలిపివేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ మరికొద్దిసేపట్లో సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి కుపెనీ వద్దకు రానుంది. తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ ఇదివరకే పలుమార్లు సిగాచి పరిశ్రమకు వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించింది. ఈ హైలెవల్ కమిటీసభ్యులుగా రెవెన్యూ, ఇండస్ట్రీ చీఫ్ సెక్రటరీ, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైర్ డిజి, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉన్నారు.

# హసన్, హుస్సేన్ పీర్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

ఊట్కూర్ : నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన మొహరం దశమి ఉత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దప్పు చప్పులతో ఊరేగింపుగా బయలుదేరి పూలు, చక్కెర ఫాతిహా అందజేశారు. హసన్, హుస్సేన్ లకు దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. భక్తుల సౌకర్యార్థం పీర్ల మసీదు పునర్నిర్మాణం చిట్టెం హయాంలో జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

# సర్కార్ స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం

జులై, ఆగస్టులో రావలసిన వరదలు మేలోనే వచ్చాయి. కృష్ణ, గోదావరి వరద నీళ్లను ఒడిసి పట్టుకుంటే 2 పంటలకు నీరందించే అవకాశం ఉంది. మోటర్లు ఆన్ చేసి ప్రాజెక్టుల నుంచి రిజర్వాయర్లు, చెక్ డాములు, చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బీఆర్ఎస్ పై బురద జల్లడంలో పోటీపడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ మీద కక్షతోని కడుపుమంటతోనే కాదనుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. మాపై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టవద్దు. నీళ్ల విలువ తెలియని వాళ్లు పాలకులుగా ఉండటం వల్ల తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ నదిలో ఎంత నీళ్లు వస్తున్నాయని చూసి అధికారులను, నాయకులను అప్రమత్తం చేసేవారు. జూరాలలో వరదొస్తే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులకు, ఇంజనీర్లకు ఫోన్లు చేసి మోటర్ల ఆన్ చేసి నీళ్లను నింపుకోవాలని చెప్పేవారు. వరద వచ్చి నెల రోజులు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్లను ప్రారంభించలేదు.

### - ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి ?

మేడిగడ్డ బ్యారేజీ గేట్లు తెరచి ఉన్నా కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఆన్ చేసి నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. కన్నెపల్లి పంప్ హౌస్ నుండి రోజుకు 2 టీఎంసీల నీళ్లు తీసుకునే అవకాశం ఉందని ఇంజనీర్లే చెప్తున్నారు. నది లేకున్నా రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ ఇలా దాదాపు 141 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లను నిర్మించాం. పంప్ హౌస్ లు, సబ్ స్టేషన్లు ఉన్నా నీళ్లు ఎత్తుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి.? మేడిగడ్డ దగ్గర ఈ నిమిషానికి 73,600 క్యూసెక్కుల నీళ్లు ప్రవహిస్తున్నాయి. కన్నెపల్లి పంప్ హౌస్ యొక్క మినిమం డ్రా డౌన్ లెవెల్ 93.5 మీటర్లు. నది ప్రవాహంలో ఎత్తు 73600 క్యూసెక్కుల నీళ్లు పోతే నది 96 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఎండీడీఎల్ కంటే రెండున్నర మీటర్లు ఎత్తులో నీళ్లు పోతున్నా ఎందుకు మోటర్ ఆన్ చేయడం లేదు. ఒక్కొక్క మోటారు 2100 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తుంది. మేడిగడ్డ అన్ని గేట్లు ఎత్తి ఉండంగా కూడా రోజుకి రెండు టీఎంసీల నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పర్ఫెక్ట్ గా ఉన్నాయని ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. పంప్ హౌస్ లక్షణంగా పనిచేస్తున్నది. బటన్ నొక్కితే నీళ్ళు వచ్చే అవకాశం ఉంది. రైతులు పంప్ హౌస్ లు ప్రారంభించాలని ఫోన్లు చేస్తున్నారు. ఎస్సారెస్పీలో 18 టీఎంసీల నీళ్లు లేవు. ఎస్సారెస్పీ కింద 14లక్షలు, మిడ్ మానేరు కింద లక్ష ఎకరాలు, కాళేశ్వరం కింద 2 లక్షల ఎకరాలు ఆయకట్టు ఉంది. కాళేశ్వరం మోటర్లు ప్రారంభిస్తే 15 జిల్లాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం కోదాడ వరకు ఎస్సారెస్పీ స్టేజి 2 కింద నీళ్లు ఇవ్వొచ్చు. మొదటి పంటకు సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడకు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. వెంటనే కాళేశ్వరం మోటర్లు ప్రారంభించి రిజర్వాయర్లు నింపి రైతులకు మొదటి పంటకు నీళ్లు ఇవ్వాలి. లేకపోతే కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది రైతులం కలిసి కన్నెపల్లికి వెళ్లి మోటర్లు ఆన్ మోటర్లు ప్రారంభించి నీళ్లిచ్చి చూపిస్తాం. కాళేశ్వరం అంటే 100 భాగాలు. 100 భాగాల్లో మేడిగడ్డ ఒక భాగం. 80 పిల్లర్లలో 2 పిల్లర్లు మాత్రమే కుంగాయి. 19 రిజర్వాయర్లు, 21 పంపు హౌస్ లు, 16 సబ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెలు, 1531 కి.మీ గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్మెంట్స్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం. మేడిగడ్డకి మరమ్మత్తులు చేయాలి. మరోవైపు కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి నీళ్లు ఎత్తిపోయాలి.

### - పోలవరం విషయంలో ఎందుకు స్పందిచలేదు

పోలవరం డయా ఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. గేట్ వాల్ కొట్టుకుపోయింది. 2000 కోట్ల రూపాయల నష్టం జరిగినా ఎందుకు ఎన్డీఎస్ఏ స్పందించలేదు. ఐదు రోజుల్లో తెలంగాణకు వచ్చి నివేదికలు ఇస్తారు కానీ 5 సంవత్సరాలైనా పోలవరం విషయంలో స్పందించరు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి బంధానికి ఇది నిదర్శనం.. పోలవరంలో డయాఫ్రం వాల్ కొట్టుకుపోతే కొత్త డయా ఫ్రమ్ వాల్ కడుతున్నారు. కాళేశ్వరం విషయంలో ఎన్డీఎస్ఏ పేరుతో ఎందుకు కాలయాపన చేస్తున్నారు' అని హరీష్ రావు విమర్శించారు.

# ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటే లక్ష్యం

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

దుండిగల్, : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, వివిధ సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్సీకి తెలియజేయడంతోపాటు పరిష్కరించాలని విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్సీ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్ పల్లి, గ్రీన్ హిల్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రీన్ హిల్స్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పద్మారావు, నాయకులు వెంకటేష్ గౌడ్, జహంగీర్ ,హాజీ ,షేక్ అమీన్, కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కస్తూరి అమర్నాథ్, జనరల్ సెక్రటరీ దామోదర్, ట్రెజరర్ నర్రా రాజు, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జెనరల్ సెక్రటరీ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, నరేష్, రాములు, నరసింహారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కృషి

**- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

మన్సురాబాద్ : సీఎం సహాయ నిధి ద్వారా నిరుపేద కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి, లెక్చరర్స్ కాలనీకి చెందిన క్రాంతి కుమార్ కూతురు యశస్విని పుట్టినప్పటినుంచి ఎదుగుదల బాధపడుతుండగా ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానాలో చేర్పించారు. చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ. 1.10 లక్షలు మంజూరు చేయించారు. సదరు ఎల్ఓసి పత్రాన్ని ఆదివారం చిన్నారి తండ్రి క్రాంతి కుమార్‌కు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని.. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతనమైన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందన్నారు.

# సెల్‌ఫోన్ స్నాచింగ్ ముఠాలోని సభ్యుడి అరెస్ట్




బంజారాహిల్స్ : రోడ్డు మీద వెళు న్న వ్యక్తి వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయిన ముఠాలోని ఓ సభ్యుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన అరవింద్‌కుమార్ అనే ప్రైవేటు ఉద్యోగి ఫిలింనగర్‌లో నివాసం ఉంటాడు. శనివారం తెల్లవారుజామున డ్యూటీ ముగించుకుని మరో నలుగురు వ్యక్తులతో కలిసి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ఆటో దిగాడు. అక్కడి నుంచి నడుచుకుంటూ ఫిలింనగర్ వైపు వెళ్తున్నాడు.కాగా జర్నలిస్ట్ కాలనీ సమీపంలోకి రాగానే వెనకనుంచి బైక్‌మీద వచ్చిన ముగ్గురు యువకులు అరవింద్‌కుమార్‌ను అటకాయించారు. తన సెల్‌ఫోన్ కాజేశావంటూ గొడవకు దిగారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్దామంటూ అతడిని బలవంతంగా బైక్‌మీదకు ఎక్కించుకున్నారు. కొంతదూరం వెళ్లాక అతడి వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. అక్కడినుంచి మాదాపూర్‌కు వెళ్లిన దుండగులు మరో యువకుడిని ఇదే విధంగా బెదిరిస్తున్న క్రమంలో అక్కడ పెట్రోలింగ్ పోలీసులు ముఠాలోని నగేష్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. అతడిని విచారించగా బంజారాహిల్స్ పీఎస్ పరిధిలోని స్నాచింగ్ విషయం బయటపడింది. ఈ మేరకు నిందితుడిని బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# హత్య కేసులో జీవితఖైదు.. ఆపై బెయిల్.. అత్యాచారం కేసులో అరెస్ట్..!




ఇప్పటికే ఒక హత్య కేసులో జీవితఖైదు పడిన వ్యక్తి బెయిల్‌పై బయటికి వచ్చి అత్యాచారం కేసులో అరెస్టయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీ లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హర్యానా రాష్ట్రం ఝజ్జర్ జిల్లా బహదూర్‌గఢ్ మున్సిపాలిటీలోని పటేల్‌నగర్ ఏరియాకు చెందిన మన్‌జీత్ అలియాస్ మంజా 2009లో ఓ హత్య కేసులో అరెస్టయ్యాడు.అతడితోపాటు అరుణ్ దబాస్ అలియాస్ బిట్టు అనే వ్యక్తికి కూడా జీవితఖైదు పడింది. ఈ ఇద్దరూ కలిసి తమతో కలిసి నేరాలు చేసే మరో వ్యక్తిని హత్య చేశారు. ఈ కేసు విచారించిన చండీగఢ్ హైకోర్టు 2012లో నిందితులిద్దరినీ దోషులుగా తేల్చి జీవితఖైదు విధించింది. ఆ తర్వాత 2015లో మంజా బెయిల్‌పై బయటికి వచ్చాడు.ఇప్పటికే ఓ కేసులో శిక్ష అనుభవిస్తున్నా అతడు తన ప్రవర్తనను మార్చుకోలేదు. గత నెలలో ఢిల్లీలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు జూన్ 11న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి కోసం గాలింపుచేపట్టారు. అయితే 20 రోజులకుపైగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న మంజా ఈ నెల 3న పట్టుబడ్డాడు. హర్యానాలోని తన స్వస్థలానికి నిందితుడు వచ్చినట్లు తెలుసుకున్న ఢిల్లీ పోలీసులు అక్కడికి వెళ్లి హర్యానా పోలీసుల సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని ఆదివారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిపై గతంలో ఉన్న పెండింగ్ కేసుల గురించి కూడా ఆరా తీస్తున్నామని తెలిపారు.

## తాటి చెట్లను తొలగించవద్దంటూ



## గీత కార్మికుల ఆందోళన

పోచారం : వెంచర్ అభివృద్ధి పేరిట గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాటి చెట్లను తొలగించి ఉపాధిని దూరం చేయవద్దని పోచారం మున్సిపాలిటీ కొర్రెముల గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. సర్వే నంబర్ 311,312,313,324,324,326పి,327లలో దాదాపు 12 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఈ భూమిలోని 85 తాటి చెట్లను ఎలాంటి సమాచారం లేకుండా వెంచర్ నిర్వాహకులు తొలగించడంతో దాదాపు రెండు వందల మంది గౌడ సంఘం సభ్యులు వెంచర్‌లో దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు పంజాల జైహింద్ గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొర్రెముల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు బుర్ర వెంకటేశం, మాజీ సర్పంచ్ బైరు రాములు గౌడ్, నాయకులు పల్లె బాబురావు, అనిల్ గౌడ్, బైరు పాండు గౌడ్, కట్ట ఆంజనేయులు గౌడ్, దేశగోని బాల్‌రాజ్ గౌడ్ గీత కార్మికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి : ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడింనది వెల్లడించారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో యువ నాయకుడు ఏరువ సాయిప్రసాద్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15వేలు ఇస్తామని, ఆసరా పింఛన్లు రూ. 4వేలు , కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారరని ఆరోపించారు. మహిళలకు రూ. 2,500ఇస్తామని, ధాన్యంపై క్వింటాలుకు బోనస్ రూ. 500ఇస్తామని ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి అర్హులకు అందకుండ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయంలో నియోజకవర్గంలో 3,250 డబుల్ బెడ్ రూమ్స్ కట్టించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా

# దత్తగిరిలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



ఝరాసంగం : ప్రకృతికి, మానసిక ప్రశాంతతకు నిలయమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం దత్తాత్రేయ స్వామి వారికి సుప్రభాత సేవ, గోపూజ, గణపతి పూజ, ఉదయం 10:15 నిమిషాలకు యజ్ఞశాల ప్రవేశం. వైదిక విద్యార్థులతో వేదమంత్రాల మధ్య ప్రవేశం నిర్వహించారు. 11 గంటలకు నారాయణ హెూమం వేదమంత్రాలు వల్లిస్తూ పురోహితులు నారాయణ హెూమాన్ని ప్రారంభించారు. 12 గంటలకు నారాయణ హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. రాత్రి మహావిష్ణువుకి ఇష్టమైనటువంటి బ్రహ్మ కమలాలు ఒకేసారి 5 వికసించాయి. ఆ పుష్పాలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, నందిని శ్రీగిరిమాత, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకల్లో కన్నుల పండువగా డోలారోహణం



ఊట్కూర్ : మత సమరస్యానికి ప్రతికగా జరుపుకునే మొహరం ఉత్సవ వేడుకల్లో భాగంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో హసన్, హుస్సేన్ పీర్ల సవారిని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం, సాయంత్రం పీర్ల చావడి నుంచి పురవీధుల్లో నిర్వహించిన సవారి (ఊరేగింపు) లో కుల, మతాల కతీతంగా భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా యువకుల అలైబలై ఆటలు, మహిళలు బొడ్డెమ్మలతో సందడి చేస్తూ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. గ్రామంలోని రుద్రా నగర్ వీధిలో నిర్వహించిన డోలారోహణం కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరకటికే వంశంలో పుట్టిన పసి బిడ్డలను ఊయలలో ఊగించి నామకరణం చేశారు.ఆదివారం రెండవ రోజు దశమి వేడుకల సందర్భంగా భక్తులు గొర్రెలు, మేకలతో కందూర్లు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. నారాయణపేట డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై లు రమేష్, శివ శంకర్, మద్దయ్య, రేవతి, గాయత్రి బందోబస్తులో పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లి పీర్ల చావడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మిఠాయిలను పంచి పెట్టారు.

# ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం.. కూల్ డ్రింక్‌లో విషం కలిపి మైనర్ హత్య




ముంబై: ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఉన్నది. ఆ యువకుడికి దూరంగా ఉంచేందుకు మైనర్ బాలుడి కుటుంబం ప్రయత్నించింది. కలత చెందిన యువకుడు కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఆ బాలుడ్ని హత్య చేశాడు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. 19 ఏళ్ల యువకుడు, 16 ఏళ్ల బాలుడి మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఏర్పడింది. నాలుగు నెలల కిందట వారిద్దరూ నాగ్‌పూర్ వెళ్లి గడిపారు. ఈ విషయం తెలిసిన మైనర్ బాలుడి కుటుంబం అతడ్ని కట్టడి చేశారు. సంబంధం ఉన్న యువకుడిని కలవవద్దని, మాట్లాడవద్దని చెప్పారు.కాగా, తనకు దూరంగా ఉండటంపై కలత చెందిన యువకుడు ఆ బాలుడ్ని హత్య చేయాలని ప్లాన్ చేశాడు. జూన్ 29న తన వద్దకు రప్పించాడు. కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఇచ్చాడు. అది తాగిన బాలుడు వాంతి చేసుకున్నాడు. ఆ తర్వాత అక్కడి బెడ్‌పై మరణించాడు. మరోవైపు కుమారుడు కనిపించకపోవడంతో బాలుడి కోసం తండ్రి వెతికాడు. ఆ యువకుడి వద్దకు వెళ్లినట్లు బాలుడి ఫ్రెండ్ చెప్పాడు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు ఆ యువకుడి ఇంటికి చేరుకున్నారు. బెడ్‌పై అచేతనంగా పడి ఉన్న కుమారుడ్ని చూశారు. ఆ పక్కనే ఆ యువకుడు కూడా కూర్చొని ఉన్నాడు. కాగా, డాక్టర్‌ను పిలిపించగా ఆ బాలుడు మరణించినట్లు నిర్ధారించారు. దీంతో అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వలింగ సంపర్క సంబంధానికి దూరంగా ఉన్నందుకు బాలుడ్ని ఆ యువకుడు హత్య చేశాడన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి




తాండూర్ : తాండూర్ మండలం బోయపల్లి బోర్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. అయిలి మల్లేష్ (36) అనే వ్యక్తి రాత్రి తాండూర్ మండలంలోని పంజాబీ దాబా నుంచి బిర్యానీ తీసుకొని మోటార్ సైకిల్‌పై బోయపల్లి బోర్డు వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడి స్వస్థలం ఓదెల కాగా ఉపాధి కోసం కాసిపేట గ్రామంలో ఉంటూ కళ్లు గీస్తూ భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడు. మృతుడు మల్లేష్ కు భార్య రాధిక, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# ఈ నెల 24న శ్రీశైలంలో కౌండిన్య గౌడసత్రం కార్యవర్గం ఎన్నిక : దేవస్థానం




ఈ నెల 24న శ్రీశైలం దేవస్థానంలో కౌండిన్య గౌడసత్రం తాత్కాలిక కార్యవర్గం ఎన్నిక నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు వసతి, భోజన సదుపాయం కల్పించేందుకు దేవస్థానం పరిధిలో ఆయా సామాజిక వర్గాలకు దేవస్థానం భూమిని కేటాయించింది. ఇందులో కౌండిన్య గౌడసత్రం సైతం ఒకటి. సదరు సత్రం నిర్వహణలో కార్యవర్గం మధ్య అభిప్రాయ బేధాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో కొత్తగా తాత్కాలిక కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సదరు సత్రం నిర్వాహకులు దేవస్థానం అధికారులను కోరారు. అందుకు అనుగుణంగా దేవస్థానం సిబ్బంది సమక్షంలో కౌండిన్యగౌడ సత్రం నూతన తాత్కాలిక కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ నెల 24న ముహూర్తం నిర్ణయించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఈ చంద్రశేఖరరెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్ పీ మురళీబాలకృష్ణ, పర్యవేక్షకులు ఎం శ్రీనివాసరావు, ఎం మల్లికార్జున, ఈ మల్లిక్ రాజా, సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసులును సభ్యులనుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలో కార్యవర్గం ఎంపిక జరుగనున్నది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు కౌండిన్య సత్రంలో ప్రత్యేక సమావేశం జరుగుతుందని.. వివాదరహితంగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని కౌండిన్య గౌడ కులపెద్దలు, డోనర్లకు దేవస్థానం సూచించింది.

# తొలి ఏకాదశి స్పెషల్.. కల్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



గుమ్మడిదల: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్యాణ రామ చంద్రస్వామి దేవాలయంలో లక్ష తులసీ దళాలతో అర్చనను వైభవంగా నిర్వహించారు. ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీదేవి భూదేవి మేత కల్యాణ రామచంద్రస్వామి దేవాలయంలోని ఆలయ వంశ పారంపర్యకులు కేవీ నర్సింహాచార్యులు, కేవీ రంగనాథచార్యులు, అచ్చుతాచార్యుల ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు సామూహికంగా లక్ష తులసి దళాలతో అర్చనలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులు కల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి, ధర్మకర్తలు, మున్సిపాలిటీ భక్తులు పాల్గొన్నారు.

### నేత్ర పర్వంగా తొలి ఏకాదశి..

తొగుట : తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని మండలంలోని వెంకట్రావుపేట వేణుగోపాల స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.. ఆలయ కమిటీ చైర్మన్ రాయరావు అరుణదిరఘుపతి రావు, ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయం లో శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక అర్చన, తులసి అభిషేకం, ప్రత్యేక పూజాది కార్యక్రమం లు నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయములో తొలి ఏకాదశి సందర్భముగా సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలుపుకుంటూ గ్రామము దిన దిన అభివృద్ధిచెందాలని మన వేణుగోపాల్ స్వామి కృపా కటాక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి వారి మంగళ శాసనములు తెలియజేశారు. తొలి ఏకాదశి సందర్భంగా గ్రామంలో పూర్తి స్థాయిలో ప్రజలు భక్తి శ్రద్దలతో శాఖాహారం తీసుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు..తొగుట ఏ ఎస్ ఐ జీడిపల్లి రాంరెడ్డి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..అలాగే గ్రామంలోని దళిత గోవిందం వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# కేరళ ఎయిర్‌పోర్టులో కదిలిన బ్రిటన్ యుద్ధ విమానం



సాంకేతిక కారణాలతో గత మూడు వారాలుగా కేరళ లోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టు లో నిలిచిపోయిన బ్రిటన్ రాయల్ నేవీ కి చెందిన యుద్ధ విమానం ఎఫ్‌-35బి ఎట్టకేలకు కదిలింది. ఆ విమానం మరమ్మతుల కోసం నిపుణులు దానిని హ్యాంగర్‌కు తగిలించి పార్క్ చేసిన ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించారు.ఆ ఫైటర్ జెట్‌కు మరమ్మతులు చేసేందుకు యూకే నుంచి 24 మంది ఏవియేషన్ ఇంజినీర్ల బృందం ప్రత్యేక పరికరాలతో రాయల్ ఎయిర్ ఫోర్స్ విమానంలో ఆదివారం కేరళకు చేరుకుంది. ఆ విమానానికి మరమ్మతులు చేసేందుకు దానిని హ్యాంగర్‌కు తగిలించి తరలించారు. విమానం మరమ్మతు ఇక్కడ పూర్తవుతుందా లేదా అనే సంగతిని బ్రిటన్ నిపుణుల బృందం పరిశీలించనుంది. ఇక్కడే మరమ్మతు పూర్తయితే ఆ విమానం స్వయంగా బ్రిటన్‌కు వెళ్లనుంది.ఒకవేళ ఇక్కడ మరమ్మతు పూర్తయ్యే అవకాశం లేకపోతే దాన్ని సీ-17 గ్లోబ్‌మాస్టర్ అనే రవాణా విమానంలో బ్రిటన్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేరళ విమానాశ్రయంలో మూడు వారాలుగా ఉన్న ఫైటర్ జెట్ ఎఫ్‌-35బి విమానానికి భారీ భద్రత కల్పించామని, సాయుధ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది కాపలాగా ఉన్నారని భారత అధికారులు తెలిపారు.కాగా గత నెల ఇండో-యూకే నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్‌-35బి విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో ఆ విమానాన్ని జూన్ 14న అర్ధరాత్రి తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరత కారణంగా విమానాన్ని అత్యవసరంగా దించినట్లు వార్తలు వచ్చాయి.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..**

**కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన గొప్ప వ్యక్తి..**

**ఉప ప్రధానిగా కూడా పనిచేశారు...**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి మన ప్రియతమ నాయకుల ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని సత్యం ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు, ఎరుకల ప్రవీణ్, అయిలి శ్రీను, అజీమ్ ఖాన్, మంథని రాకేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, అతను భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమకారుడు రాజకీయ నాయకుడు.అతను 40 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలలో మంత్రిగా పనిచేశాడు, భారత చరిత్రలో అత్యధిక కాలం పాటు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన వ్యక్తిగా నిలిచాడు.అతను 1977–79 మధ్య ఉపప్రధాన మంత్రిగా కూడా పనిచేశాడు.బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో దళితుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడు. సమాజంలో ఉన్న అసమానతలు కుల వివక్షపై అందరికీ సమాన విద్య సమాన హక్కుల కోసం వారు ఎంతగానో కృషి చేశారు అతను దళిత వర్గాల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు.మహాత్మ జ్యోతిబాపూలే,డాక్టర్ బాబాసాహెబ్,అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్, ఈ మహనీయుల ఆలోచన మేరకు ప్రియతమ నాయకులు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తూ ఉన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు మెరుగైన విద్య వైద్యం మౌలిక సదుపాయాలు ఉద్యోగ కల్పన కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని ఆ మహనీయుల ఆశయ సాధనలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం మేమంతా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోలు శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, గోటికారి కిషన్, దొరగొల్ల శ్రీనివాస్, తోకల మల్లేష్, వేల్పుల రాజు, భీముని వెంకటస్వామి, మంథని శ్రీనివాస్, ఎరుకల సురేష్, బూడిద తిరుపతి, దిగంబర్, మంథని సమ్మయ్య, జనగామ సడవాలి, బూడిద రంజిత్, ఆరెల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాలమేరకు.

**- పార్టీ అధ్యక్షుడు వేగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు 39 వర్ధంతి వేడుకలు.**

**- ఉప ప్రధానిగా దళితుల కోసం ఎంతో చేసిన గొప్ప వ్యక్తి..**

**- కేంద్ర మంత్రివర్గంలో ఎక్కువ కాలం పనిచేసిన మహనీయుడు..**



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మండల పార్టీ అధ్యక్షుడు ఏ గోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనేకమైన విగ్రహాలు పెట్టి ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలకు వెలుగు చూపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. బాబు జగ్జీవన్ రావు ఒక దళిత బిడ్డ ఆ దళిత బిడ్డ స్వాతంత్రం కోసం ఎన్ని రకాల పోరాటం చేసి ప్రజలను ఏ విధంగా చైతన్యం చేసిండో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఈక్కడ విగ్రహం నెలకొల్పడం జరిగింది ప్రజానీకానికి ఎందుకు తెలియజేస్తున్నాం అంటే ఇక్కడ ఉన్న అటువంటి నాయకులు మరి గతంలో పరిపాలించినటువంటి వారు గానియండి ఇటువంటి విగ్రహాలు పెట్టకపోవడం చాలా బాధాకరమైన వంటి విషయం ప్రజలు గమనించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాం మహనీయులను స్మరించుకుంటేనే మనకు భవిష్యత్తు ఉంటది మన జాతికి ముందు తరాల వారికి తెలిసే విధంగా ఉండాలి ఇక్కడ అన్నగారిన కులాల ఐకమత్యం కోసం పోరాటం చేసిన పుట్ట మధును కాపాడుకోవడం అవసరం ఉన్నదని తెలియజేసినారు . మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు అన్ని జాతుల బిడ్డలు కూడా సంఘీభావం తెలియజేస్తున్నారూ ప్రజలందరం మరొకసారి గెలిపించుకోవాలని గుర్తు చేస్తున్నాం అనంతరం మంథని మండల అధికార ప్రతినిధి మంథని లక్ష్మణ్ మాట్లాడుతూ ఈరోజు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేసుకున్నాం అంటే పుట్ట లింగమా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుట్ట మధుకే దక్కుతుంది మహనీయుల వర్ధంతి జయంతులు చేయడం వలన మన ప్రజలకు అణగారిన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు మైనార్టీలకు అందరికీ తెలిస్తే చైతన్యవంతులు అయితారని తెలియజేస్తూ అనేక విగ్రహాలు పెట్టినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు నెలకొల్పిన సందర్భంగా పుట్ట మధుకు అన్ని జాతుల బిడ్డలు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారూ ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జంజర్ల శేఖర్ , మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మన్న, కొత్త బాలయ్య, మాచిడి సత్యనారాయణ గౌడ్, ఆసిఫ్, జంజర్ల రమేష్, మాచిడి సత్యనారాయణ గౌడ్, జోడి శ్రీకాంత్, బండారి శ్రీకాంత్, ధర్మారం సంతు బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఉప్పల్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు గా మింద్రాల నర్సింగ్ రావు



**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు గా మింద్రాల నర్సింగ్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ నియామక పత్రాన్ని నర్సింగరావు కు అందించారు. ఈ సందర్భంగా మింద్రాల నర్సింగ్ రావు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై పోరాడుతానన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి బహుజన్ సమాజ్ పార్టీ జెండాను ఎగరవేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను ఇచ్చినందుకు బీఎస్పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రాగిరి జ్ఞానేశ్వర్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రబెల్లి మల్లేశం, సెక్రెటరీ చుక్క దయానంద్, మరియు ఉప్పల్ అసెంబ్లీ ఇన్చార్జ్ కొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులు ముఖర్జీ కి ఘన నివాళులు

**- భాజపా మండలాధ్యక్షులు**

**- ఎడపల్లి పర్శరాములు**

**- డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో నివాళులు**

**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అర్పించిన జాతీయవాది, విద్యావేత్త, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం బోయినిపల్లి మండల కేంద్రంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ" స్వతంత్ర భారత రాజకీయ రంగంలో సిద్ధాంత రహిత రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు వెల్లువెత్తుతున్న కాలంలో, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక దీప శిఖగా వెలుగులు ప్రసరించారు. ఆ వెలుగు క్షణకాలమైనా, దేశ భవిష్యత్తును మార్గనిర్దేశం చేసింది. ఆయన స్థాపించిన 'భారతీయ జనసంఘం' దేశ రాజకీయాల్లో ఒక సైద్ధాంతిక మార్గాన్ని ఏర్పరచింది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, భాజపా నాయకులు స్వామికుమార్, చిలుముల రమేష్, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, రాచర్ల రాజేశం, కళ్యాణ అనిల్ రజనీకాంత్, రామనుజం, సావన్ పెల్లి అనిల్, నాయిని నాగరాజు సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాపులకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- కాపునాడు తెలంగాణ అధ్యక్షుడు గంధం కరుణాకర్ నాయుడు**

**- తెలంగాణలో కాపులు, మున్నూరు కాపులు ఆవేదన**

**సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటూ ఉంటున్న కాపు,మున్నూరు కాపు సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కాపునాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గంధం కరుణాకర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్న కాపు,మున్నూరు కాపు సామాజిక వర్గానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో తీవ్ర అన్యాయం చేసిందని, కాపు సామాజిక వర్గం రాష్ట్రంలో 27% శాతం ఉన్న పీసీసీలో గాని,నామినేటెడ్ పదవులులో గాని మంత్రి పదవి కానీ ఏ ఒక్క మున్నూరు కాపు.కాపు సామాజిక వర్గానికి పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబెట్టలేదని కరుణాకర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర కుల సంఘాల సామాజిక వర్గాలకు న్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాపు సామాజిక వర్గంపై ఎందుకింత వివక్ష కట్టిందని ప్రభుత్వ పెద్దలను సూటిగా ప్రశ్నించారు. కాపు,మున్నూరు కాపులపై చిన్న సూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎలక్షన్లలో తమ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ వెంటే ఉండి గత ప్రభుత్వం కాపు కులస్తులను ఎన్ని ఇబ్బందులు పెట్టిన వారు కాంగ్రెస్ పార్టీ జెండాను వదిలి పెట్టలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ కు అండగా ఉన్న కాపు,మున్నూరు కాపులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాపులను పక్కకు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎదవ చేశారు.. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కాపుల అండ తప్పనిసరి అనుకుంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మున్నూరు కాపులను కాపులను గుర్తించి మా కాపులకు సరియైన న్యాయం చెయ్యకుంటే కాపు కులస్తుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.రాజీవ్ యువ వికాసం పథకం లో కాపులకు ఆప్షన్ ఇవ్వకుండా కాపు కులస్తులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని కాపు యువత ఆవేదన వ్యక్తం చేశారు. కాపు,మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం కనీసం 20 వేల మందికి అయిన విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కాపు, మున్నూరు కాపులు ఐఏఎస్, ఐపీఎస్,ఐఆర్ఎస్ ఇతర ప్రభుత్వం ఉన్నతి హోదాలో ఉన్న వారు ఏనాడు కూడా కాపు కులస్తుల ఉన్నతికి సహకరించటం లేదని కరుణాకర్ నాయుడు ఆవేదన వెలిబుచ్చారు. తోటి ఇతర కులస్తులు తమ కులాలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు అన్ని ఆత్మ విమర్శ చేసుకోవాలని,కానీ కాపు,మున్నూరు కాపులు ప్రభుత్వ ఉన్నత పదవులో ఉన్న అధికారులు కాపులు అభివృద్ధికి చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.నామినేటెడ్ పోస్టుల్లోను కాపు, మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మా సామాజికవర్గానికి చెందిన మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని,మున్నూరు కాపులకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కరుణాకర్ నాయుడు కోరారు..



## స్వాతంత్ర సమరయోధుడి కుటుంబానికి మాయని మచ్చ రమేష్ బాబు

**- అధికార బలంతో నాపై అక్రమ కేసులు పెట్టాడు..!**

**- మా పాపం తగిలి పౌరసత్వం కోల్పోయాడు..!!**

**- దొరనే దొంగ అన్న చందంగా అయన వ్యవహారం**

**- భారతదేశ అత్యున్నత చట్టాలను మోసగించిన చరిత్ర ఆయనది**

**- 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న.. ఒక్క కార్యకర్తను సంపాదించుకోలేకపోయాడు**

**- ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలి**

**- వేములవాడ మాజీ ఎంపీపీ : రంగు వెంకటేశం గౌడ్ డిమాండ్**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదంటూ ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన న్యాయపోరాటం గత కొద్ది రోజుల క్రితం ఫలించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రెవెన్యూ అధికారులు రమేశ్ బాబు ఓటుహక్కును తొలగిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేయడాన్ని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక గొప్ప భారత స్వాతంత్ర సమరయోధుడి కుటుంబంలో జన్మించి చెన్నమనేని కుటుంబానికి ఒక మాయని మచ్చగా రమేష్ బాబు చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. గతంలో తాను ప్రజల పక్షాన పోరాడితే అధికార బలంతో తప్పుడు రిజర్వేషన్ ఎస్సీ తీసుకువస్తే హైకోర్టు ద్వారా జనరల్ రిజర్వేషన్ తీసుకువచ్చి వట్టెంల ఎంపిటిసిగా పోటీ చేసి గెలిచానని, తనకున్న అధికార బలంతో ప్రజల పక్షాన పోరాడితే అక్రమ కేసు పెట్టి 41 రోజులు జైల్లో వేశాడని ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి తనను అనేక ఇబ్బందులకు గురి చేశారని, అయినా కూడా ప్రజల పక్షాన పోరాడామని, తన పాపమే పౌరసత్వ రూపంలో ఆయనను వెంటాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పౌరసత్వం ఉండి భారత దేశ అత్యున్నతమైనటువంటి చట్టాలను మోసం చేసిన ప్రొఫెసర్ గా ఆయన చరిత్ర ఎప్పుడు మర్చిపోదని వ్యాఖ్యానించారు. నీతి, నిజాయితీగాచెప్పుకునే వ్యక్తి కి ఓటు హక్కు తొలగిస్తే కనీసం ఒక్క కార్యకర్త అయినా ఆయన గురించి మాట్లాడకపోవడం విడ్డూరమని, 15 ఏళ్లు వేములవాడ ఎమ్మెల్యేగా ఉండి కేవలం ఒక్కరంటే ఒక్క కార్యకర్తను కూడా తన వెంట సంపాదించుకోలేకపోయారని అన్నారు. దొరనే దొంగ అన్న చందంగా రమేష్ బాబు వ్యవహారం ఉందన్నారు. ఆయన ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారా రమేష్ బాబు పై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో ఆదివారం దేశ స్వాతంత్ర సమరయోధుడు,మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ బహుజన సేన నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. "సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన ఆయన, దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి," అని అన్నారు. అలాగే, వేములవాడ పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇది సమ సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, లక్కే దినాకర్, మల్లారం హరీష్, అలువాల రాము, మల్లారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




వేములవాడ,(ప్రశ్న న్యూస్)భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని పట్టణ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవితం, ఆశయాలు,సిద్ధాంతాలను వివరిస్తూ,ఆయన దేశాభివృద్ధికి చేసిన విశేష కృషిని గుర్తు చేశారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి వివేక్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి,కట్కం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, నామాల శేఖర్, గుడిసె మనోజ్ కుమార్, బిల్ల కృష్ణ, పిన్నింటి హన్మండ్లు, నేరెళ్ల కిరణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు పార్టీ పరిరక్షణకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని సంకల్పం వ్యక్తం చేశారు.

## బాబు జగ్జీవన్ రావ్ 39 వర్ధంతి: ఏఎంసీ చైర్మన్




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న నాగ్ పూర్ రహదారి పై బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవేందర్ (దేవుడు) నేతృత్వంలో నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు.ఉదయం తొమ్మిది గంటల నుంచి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని పాలాభిషేకం చేసి,పూలమాల వేసి అలంకరించిన దేవేందర్. అనంతరం బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.అలాగే ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ పేద ప్రజలకు చేసిన సేవలు ఇప్పటికీ దేశం మర్చిపోలేదని,ముఖ్యంగా ఆయన అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్ రావ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు రాగిరి. అదిగాక ఉదయం నుంచి స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు,సంఘం పెద్దల బాబు జగ్జీవన్ రావ్ కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇన్చార్జ్ ఇటిక కిషన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిగుండం ప్రవేశం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు సందర్భంగా అగ్నిగుండ ప్రవేశము కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.ముందుగా శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వారి ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, శివ యాదవ్, నియోజవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయశ్యామ్,ఆవుల శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, రామచంద్ర రెడ్డి, కొల్లూరు హరినాథ్ నాయుడు, పెరుమాళ్ చౌదరి,వేలూరు రమేష్, షేక్ అస్లాం, ఫజల్, బాబు,జయ కృష్ణ, సూరి, రవి, సుధీర్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 220 మరియు 221 లో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి మాన్య ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరిగినటువంటి సంక్షేమ కార్యక్రమాలు పెన్షన్ ఉచితంగా దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ తల్లికి వందనం కార్యక్రమం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ చైతన్య పరుస్తూ అదేవిధంగా రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాల గురించి గ్రామంలో ప్రజలకి వివరించి వారికి అందిన లబ్ధి మరియు జరగాల్సినటువంటి పనులు గురించి తెలుసుకున్న రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం యాదవ బూతు కమిటీ కో కన్వీనర్లు వెంకటేష్ పార్టీ నాయకులు మాణిక్యం చిరంజీవులు ముని బత్తయ్య దినేష్ దేశ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సేవలో... "మై వేములవాడ

**- లాల లింగమూర్తి పెళ్లిరోజు వేడుకను సేవ గా మార్చిన ట్రస్ట్ సభ్యులు**

**- చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ**

**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు లాల లింగమూర్తి(అడ్వకేట్) పెళ్లిరోజు వేడుక సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 80 మంది రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ, "మా ట్రస్ట్ ద్వారా దాతల పుట్టినరోజు, పెళ్లిరోజు లాంటి ప్రత్యేక సందర్భాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సేవలందించడమే మేము పాటిస్తున్న సంప్రదాయం" అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారు



ఎక్కువగా సామాన్య ప్రజలు, పేదలే కావడంతో, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, పాత సంతోష్, పసుల



శ్రీనివాస్, సగ్గు రాహుల్, తాళ్లపల్లి ప్రశాంత్, దాత లాల లింగమూర్తి పాల్గొన్నారు.

## ఎండి అసదుల్లా కు శుభాకాంక్షల వెల్లువ



కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్) తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు శాశ్వత సీఈఓ గా ఎండి అసదుల్లాను న్యాయవాది డాక్టర్ మిథున్ పాలందర్ థోర్, తెరాస నాయకుడు జి. స్వరూప్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసదుల్లాను రాష్ట్ర ప్రభుత్వం వక్ బోర్డు సీఈఓ గా నియమించడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ అసదుల్లా సేవలను గుర్తుంచి ఆయనకి పదవి అప్పుజెప్పినందుకు ఆనందం వ్యక్తం చేశారు.సమాజ సంక్షేమం పట్ల అంకితభావంతో వ్యవహరించి అసదుల్లాకు ఈ పదవి దక్కడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.ఆయన పదవిని సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు అగ్నిగుండ మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యం పెట్టుకోవడం జరిగింది మరియు దుర్యోధన దుశ్శాసన వధ, పూర్ణాహుతి, అగ్నిగుండము వెలిగించు కార్యక్రమాన్ని దేవస్థానం అధికారులు, పురోహితులు, భక్తుల మధ్య అగ్నిగుండ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ రవి, నాగభూషణం యాదవ్, ఏసిఎస్ఓ సుదర్శన్ రెడ్డి,అనుబంధం ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంస్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడుమ ఘనంగా నిర్వహించడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమాజంలో అణగారిన వ్యవస్థ బలోపేతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడని అదేవిధంగా నేటి భవిష్యత్ తరాల వారికి ఆయన మార్గదర్శి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్ మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, చందు, పురుషోత్తం,సారథి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## "జల్సా యాదే ఉసేని" మొహరంలో:ఎమ్మెల్యే,ముద్దం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, బడుగు బలహీన వర్గాలకు నిత్యం ఆలోచించే మహనీయులు మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్ రావ్ 39వ వర్ధంతి రోజున ఆయనను స్మరించుకోవడం అదృష్టం అన్నారు.అలాగే స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ గొప్ప దేశభక్తి, మానవత్వం కల్గిన గొప్ప నాయకులు,ఆయన చేసిన సేవలు దేశం మర్చిపోదన్నారు.

అలాగే ఆయన అట్టడుగు స్థాయి నుండి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్ రావ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు.అప్పటి
మహనీయులు ఆలోచనలు దేశానికి,సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు పోయేవారు.
"జల్సా యాదే ఉసేని"మొహరం:నిన్న ఆదివారం ఉదయం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ కలిసి "మార్కోజ్ ఆహే సున్నాథ్ బర్కతే రజా"మధరస కోసం భూమి పూజ కార్యక్రమాలో పాల్గొన్నారు.మజీద్ కు చెందిన"215"గజాల విస్తీర్ణంలో రెండంతస్తుల మెడలో మైనారిటీ విద్యార్థుల కోసం త్వరలో అందుబాటులోకి "మధరస"ను తీసుకురాబోతున్నట్లు ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు.అలాగే మొహరం సందర్భంగా సుమారు 500ముస్లిం సోదరులకి పాలను అందజేశారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.ఈకార్యక్రమంలో భారసా సీనియర్ నాయకులు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ మాజీ చైర్మన్ దేవేందర్ గౌడ్,కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, మేకల హరినాథ్, గుండెల్లో జగదీష్ బాబు, మంద మధుకర్, బ్యాగరి నర్సింహా, సత్యమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మక్కల నర్సింగ్ రావు, దండుగుల సందీప్, స్వామి, గణేష్, అరుణ్, శ్రీనివాస్, అల్లాపూర్ గౌస్ బాయ్, ఇర్ఫాన్ బాయ్, నస్రీన్‌బాయ్, సలీం బాయ్, వసీం బాయ్, వాజీద్, అజీమ్ మాము, ఖదీర్ బాయ్, జాకీర్ ఆరీఫ్, జిమీర్ విజన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు కార్యకర్తలతో కలిసి ఆ మహనీయుడికి నివాళులర్పించడం జరిగినది.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త, విద్యా సంస్థలలోచైర్మన్ పనిచేస్తూ భారత స్వాతంత్ర పోరాటంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ పాల్గొన్నారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ క్యాబినెట్లో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారని, కానీ 1949లో అప్పటి పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాకత్ అలీ ఖాన్ తో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా మాట్లాడి మంత్రి పదవికి రాజీనామా చేశారు. తదనంతరంహిందూ జాతీయవాద సిద్ధాంతం గల పార్టీ ఈ దేశానికి అవసరమని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ అధినేత గోల్వాకర్ తో చర్చలు జరిపి 1951 లో జన సంఘం ఏర్పాటు చేసి ఆ పార్టీ సంస్థాగత అధ్యక్షులుగా పనిచేశారు ఈ దేశంలో హిందువులు, ముస్లింలకు ఓకే పౌరస్మృతి ఉండాలని కాశ్మీర్లో ఆర్టికల్ 370 రాజ్యాంగ ప్రకరణ ఈ దేశానికి చాలా పెద్ద ప్రమాదం అని దానికి వ్యతిరేకంగా పోరాడుతూ కాశ్మీర్లో అనుమానాస్పదంగా మృతి చెందారు.వారి ఆశయాలను దేశ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దుచేసి నిజమైన నివాళులర్పించారనికొనియాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్,జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, సీనియర్ సభ్యులు జీవి అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్,లింగా బత్తిన గోపాల్ ,వాసు యాదవ్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తాని కొండ్ల భరత్ నాయుడు,దళిత మోర్చా అధ్యక్షులు యతీష్,సోషల్ మీడియా కన్వీనర్ గిరిధర్ సాయి, సురేష్,యువమోర్చ సభ్యులు ధనుష్, మారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిలో హరిహర వీరమల్లు ఈవెంట్..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక యాక్షన్ డ్రామా 'హరి హర వీర మల్లు'. ఈ చిత్రం జులై 24న దేశవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కి విశేషమైన స్పందన లభించగా, సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ యోధుడిగా కనిపించనున్నాడు. ఇక చిత్ర విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. అయితే ఇప్పటివరకు పవన్ కల్యాణ్ ఎలాంటి ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్లను భారీ స్థాయిలో నిర్వహించాలని మేకర్స్ సీరియస్‌గా ప్లాన్ చేస్తున్నారు. జులై 17న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగనున్న ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరుకానున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమానికి యోగితో పాటు రాష్ట్ర మంత్రులు, భోజ్‌పురి సినీ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తర భారతంలో సినిమాపై హైప్ క్రియేట్ చేయాలని యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని తర్వాత జూలై 19న తిరుపతిలో మరో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసే అవకాశం ఉంది. ఆయనతో పాటు మరికొంతమంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ ప్రీ-రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. హరిహర వీరమల్లు చిత్రానికి జాగర్లమూడి క్రిష్ దర్శకత్వం వహించగా, కథ నిర్మాణంలో జ్యోతి కృష్ణ కూడా భాగంగా ఉన్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. దయాకర్ రావు మరియు ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'హరి హర వీర మల్లు' చిత్రం సాంఘిక సందేశంతో పాటు చారిత్రక నేపథ్యాన్ని మిళితం చేస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' ఫస్ట్ లుక్ విడుదల..




బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా తన అప్‌కమింగ్ సినిమా నుంచి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్' . ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నేడు అతడి పుట్టినరోజు సందర్భంగా 'ధురంధర్' ఫస్ట్ లుక్ పేరిటా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు ప్రముఖ నటులు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, మరియు అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జ్యోతి దేశ్‌పాండే (జియో స్టూడియోస్), అలాగే లోకేష్ ధర్ మరియు ఆదిత్య ధర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# అడివి శేష్ 'డెకాయిట్' షూటింగ్‌లో జాయిన్ అయిన మృణాల్ ఠాకూర్



టాలీవుడ్ యువ నటుడు అడివి శేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్. షానీల్ డియో దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. ఈ సినిమాను హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తుండగా.. ఇటీవలే విడుదలైన సినిమా పవర్-ప్యాక్డ్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో నటి మృణాల్ ఠాకూర్ జాయిన్ అయ్యింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రకటించారు. ప్రస్తుత షెడ్యూల్‌లో మేకర్స్ అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, అనురాగ్ కశ్యప్, కామక్షి భాస్కర్లా వంటి ప్రముఖ నటులు కూడా భాగమయ్యారు. ఈ సినిమాకు అడివి శేష్ మరియు షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్‌ప్లే అందించారు.

సుప్రియ యార్లగడ్డ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

# 'తానా' వేదికపై సమంత కన్నీళ్లు

## తెలుగు ప్రేక్షకుల అభిమానానికి ఫిదా



స్టార్ హీరోయిన్ సమంత మొదటిసారిగా స్టేజ్ పై ఓపెన్ అయ్యారు. అమెరికా జరిగిన తనా వేడుకల్లో ఫుల్ ఎమోషన్ గా ఫీలయ్యారు. తనపై అభిమానులు కురిపిస్తున్న ప్రేమను ,అభిమానాన్ని తలచుకుని కంటతడి పెట్టుకున్నారు. తెలుగు ఆడియన్స్ తనకు ఓ గుర్తింపునిచ్చి, కుటుంబంలా అండగా నిలిచారని చెబుతూ ఉద్వేగానికి గురయ్యారు. అభిమానులు చూపిన ప్రేమకు గౌరవంగా వేదికపై నుంచే తలవంచి నమస్కరించారు. "నా మొదటి సినిమా 'ఏ మాయ చేసావె' నుంచి నన్ను మీ సొంత మనిషిలా ఆదరించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు 15 ఏళ్లు పట్టింది" అన్నారు. తన జీవితంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా, కొన్ని పొరపాట్లు చేసినా ప్రేక్షకులు తన వెన్నంటే ఉండి ప్రోత్సహించారని సమంత గుర్తుచేసుకున్నారు. తన సినీ ప్రయాణంలో ప్రేక్షకుల పాత్ర ఎంత గొప్పదని.. తన ఎదుగుదలకు, నేడు తాను ఈ స్థాయిలో ఉండటానికి తెలుగు ప్రేక్షకుల ఆదరణే కారణమని గుర్తుచేస్తున్నారు. వారి ప్రేమ, మద్దతు లేకుండా తన ప్రయాణం ఇంత సులువయ్యేది కాదని, ప్రతి అడుగులోనూ వారి ప్రోత్సాహం తనకు కొండంత అండగా నిలిచిందని తెలిపారు. ఆమె మాటల్లోని నిజాయితీ, అభిమానుల పట్ల ఆమెకున్న కృతజ్ఞతా భావం ఆడియన్స్ ను కదిలించింది. "ఎక్కడికి వెళ్లినా, ఏ పరిశ్రమలో పనిచేసినా తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా? అనే ఆలోచిస్తాను.

మీరు నాకొక గుర్తింపు, కుటుంబాన్ని ఇచ్చారు. ప్రాంతాల పరంగా మనం దూరంగా ఉండొచ్చు కానీ, మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు" అని చెబుతూ సమంత తన ప్రసంగాన్ని ముగించారు. తెలుగు ప్రేక్షకులు తనకు కేవలం అభిమానులే కాదని, తన కుటుంబంలో ఒక భాగమని ఆమె పదే పదే చెప్పారు. వారి ప్రేమ తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని, వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. సమంత మాటలు అక్కడి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆమె నిస్వార్థమైన ప్రేమకు, వినయానికి అందరూ చప్పట్లతో అభినందించారు.

# సినిమాలు వదిలేద్దామనుకున్నా

## ఆ సినిమా నా లైఫ్ నే టర్న్ చేసింది

'సూపర్' మూవీతో తెలుగులో ఎంట్రీ ఇచ్చి.. గ్లామర్స్ డాల్ గా మారిన అనుష్క.. టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. హీరోయిన్‌గానే కాకుండా లేడీ ఓరియెండెట్ సినిమాలతో ఎక్కడికో వెళ్లిపోయింది. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్ లోనూ టాప్ హీరోయిన్ గా ఎదిగిన అనుష్క 'బాహుబలి' సిరీస్‌తో పాన్ ఇండియా రేంజ్‌కి వెళ్లింది. అయితే ' సైజ్ జీరో ' సినిమా కోసం బరువు పెరగడంతో ఆమె కెరీర్ ఒక్కసారిగా డౌన్ అయిపోయింది. ఆ తర్వాత సినిమాలకు కొంతకాలం దూరమై 'శెట్టి పోలిశెట్టి' సినిమాతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. లేటెస్ట్ గా ' ఘాటి 'తో తెలుగు తెరపై కనిపించబోతున్న అనుష్క ప్రమోషన్లలో బిజీ అయింది. ఈ ఈక్రమంలోనే తన కెరీర్‌తో పాటు పర్సనల్ విషయాలు షేర్ చేసుకుంది. 'ఇండస్ట్రీలోకి వచ్చిన తొలిరోజుల్లో ఓసారి కె.రాఘవేంద్రరావుని కలిసి మాట్లాడాను కానీ ఆయన డైరెక్షన్లో నటిస్తానని అస్సలు ఊహించలేదు. ఆ తర్వాత కొంతకాలానికే ఆ కోరిక ' ఓం నమో వెంకటేశాయ' ద్వారా తీరింది. చదువుకునే రోజుల్లోనేను సినిమాలు పెద్దగా చూసేదాన్ని కాదు. అందుకే సినిమా ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో షూటింగ్ హడావుడి చూసి కంగారు పడిపోయేదాన్ని. నాకు ఈ సినిమాలు సెట్ కావనుకుని తిరిగి వెళ్లిపోయి యోగా టీచర్‌గా కెరీర్ కంటిన్యూ చేద్దామనుకున్నా. ఇన్నేళ్ల కెరీర్‌లో 'అరుంధతి' సినిమా నాకు చాలా స్పెషల్. ఆ సినిమా వల్లే నేనిప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను'. 'సైజ్ జీరో' సినిమా కోసం బరువు పెరగడం, ఆ తర్వాత తగ్గడం... ఇలా చాలానే కష్టపడ్డా. ముందుగా ప్రోస్థెటిక్ మేకప్ ద్వారా నన్ను లావుగా చూపిద్దామని ప్రయత్నించగా.. స్క్రీన్ మీద అనుకున్నట్లుగా కనిపించలేదు. దీంతో నేను బరువు పెరుగుతానని చెప్పాను. యోగా టీచర్‌గా బరువు తగ్గడం చాలా కష్టమని తెలిసినా అన్నం, కూరలు తింటూనే 20 కిలోల వరకు పెరిగాను. మొదట్లో పెద్ద తేడా అనిపించకపోయినా పరుగెడుతున్నప్పుడు ఇబ్బంది పడేదాన్ని. ఆ తర్వాత బరువు తగ్గడానికి చాలా కష్టపడ్డాను. నేను ఫుడీని. అలాగని ఎక్కడపడితే అక్కడ తినను. ఇంటి భోజనం, అమ్మ చేతి వంట అంటే చాలా ఇష్టం. పప్పుచారు ఒక్కటి ఉంటే చాలు ఇంకేం అక్కర్లేదు. నాకు హారర్ సినిమాలంటే చాలా భయం. 'భాగమతి' సినిమా చేసినా ఎప్పుడూ హారర్ సినిమాలు చూడను' అంటూ తన పర్సనల్ విషయాలు షేర్ చేసుకుంది.



# ఫిష్ వెంకట్‌ని పరామర్శించిన మంత్రి , ఫిషరీస్ చైర్మన్

**- బాధిత కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం అందజేసిన మంత్రి**

**- రూ.50 వేలు అందించిన చైర్మన్ మెట్టు సాయికుమార్**

**- మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి వాకిటి ఆదేశం**



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** తెలుగు చలనచిత్ర ప్రముఖ నటుడు ఫిష్ వెంకటేష్ గత కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ బోడుప్పల్ ఆర్. బీ.ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రివర్యులు డా.వాకిటి శ్రీహరి స్వయంగా ఆస్పత్రికి వెళ్లి ఫిష్ వెంకట్ ను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఫిష్ వెంకట్ గారి ఆరోగ్య పరిస్థితి గురించి సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకుని ఆయనకు అందిస్తున్న చికిత్సల గురించి వాకబు చేశారు. అవసరమైతే ఫిష్ వెంకట్ కోసం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ రూ.50 వేల ఆర్థిక సహాయం అందించి, నటుడు వెంకట్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**తెలంగాణ యాసకు ఫిష్ వెంకట్ జీవం పోశారు :**

తెలంగాణ యాస భాషలను ఉమ్మడి రాష్ట్రాలకు పరిచయం చేసిన ఇద్దరు నటుల్లో ఫిష్ వెంకటేష్ ఒకరిని మంత్రి వాకిటి శ్రీహరి గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఈ విధంగా ఆసుపత్రిలో ఉండటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఫిష్ వెంకట్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా కూడా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐఐటి మద్రాస్ తో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ జక్కాపూర్ భాగస్వామ్యం





**సిద్దిపేట్ (ప్రశ్న న్యూస్)** స్కూల్ కనెక్ట్ పేరుతో ఐఐటి మద్రాస్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ జక్కాపూర్ భాగస్వామ్యం కాబోతున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ తెలియజేశారుదేశంలోనే ప్రతిష్టాత్మకమైన మద్రాస్ ఐఐటి తో జక్కాపూర్ విద్యార్థులు భాగస్వామ్యులై ఐఐటీలో చేరడానికి కావలసిన ప్రాథమిక విషయాలు అయినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ లాంటి వివిధ కోర్సులకు సంబంధించిన ప్రాథమిక విషయాలు కోడింగ్ సంబంధించిన అవగాహన ఐఐటి ప్రొఫెసర్ల చేత ఆన్లైన్ ద్వారా జక్కాపూర్ విద్యార్థులు నేర్చుకోబోతున్నారు అని అన్నారు. దీనికి సంబంధించిన పూర్తి విధి విధానాన్ని త్వరలో పాఠశాలకు తెలియజేస్తామని ఐఐటి ప్రతినిధులు మెయిల్ ద్వారా తెలియజేశారని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం మరియు రాబోయే రెండు సంవత్సరాలు కూడా ఈ భాగస్వామ్యంతో విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకొనున్నారని అన్నారు.ఇప్పటికే పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ జక్కాపూర్ విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధిస్తూ అత్యధిక సక్సెస్ రేట్ తో విజయాలను సాధిస్తూ జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా నిలబెట్టారని సంతోషం వ్యక్తం చేశారు.మద్రాస్ ఐఐటి స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాం తో ఆన్లైన్లో నిర్దిష్టమైన సమయాల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక లాగిన్ ద్వారా పాఠాలు బోధించనున్నారని అన్నారు.రాబోయే కొద్ది రోజులలో విషయ పరిజ్ఞానం, అంకిత భావం ఉన్న జక్కాపూర్ పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శనంలో జక్కాపూర్ టు ఐఐటి నినాదాన్ని విద్యార్థులు తప్పక సాకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపిక కావడంలో కృషిచేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్ ను అభినందించారు.

# దేవాలయాల అభివృద్ధికి సహకరించండి: సంతోష్ రాజు

**దేవాలయాలు అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత హిందువులపై ఉంది**





**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయానికి ఓంకారం సంతోష్ రాజు ధర్మపత్ని వీణ 25 వేల రెండు రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి దేవాలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా సంతోష్ రాజు మాట్లాడుతూ హిందువుల దేవాలయాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన హిందువుల పై ఉందన్నారు. ఎక్కడ చిన్న దేవాలయం ఉన్న దానిని స్థానికంగా ఉన్న ప్రజలు పలుకుబడి ఉన్న మహానుభావులు ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. మన దేశంలోని చిన్న పెద్ద దేవాలయాలకు ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉందని దేవతలు ప్రత్యక్షమై ప్రజల మొక్కులను తీర్చిన ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. అందుకోసమే ప్రతి హిందువు తన సంపాదనలో 10 శాతం దానధర్మాలకు దేవాలయాల అభివృద్ధికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షులు సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, మరియు హరీష్ చారి, హరీష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ భవనం వద్ద మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ పానుగంటి రవీందర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో ఒకరు బాబూ జగ్జీవన్ రామ్ అని ,అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకున్నారని,జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని,దేశ రాజకీయాల్లో ఒక సరికొత్త నినాదంగా మారిన వ్యక్తినీ అని కొనియాడారు. బ్రిటిష్ వారు 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకువస్తున్న సందర్భంలో ఆల్ ఇండియా అణగారిన వర్గాల సమాఖ్య'ను ఏర్పాటు చేసి దళిత బహుజన వర్గాలను జాతీయ స్థాయిలో ఐక్యపరచే కార్యాచరణకై ఉద్యమించారాని,దేశ రక్షణ శాఖ మంత్రిగా ఆయన కార్యసాధన ఎప్పటికీ ఆదర్శనీయమనీ పేర్కొన్నారు.దేశ ప్రజల చేత 'బాబూజీ' అన్న పిలుపు పొందిన గౌరవం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే దక్కిందనీ ఒకరు మహాత్మాగాంధీ కాగా,మరొకరు బాబూ జగ్జీవన్ గారు అని,నేటి రాజకీయ నాయకులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని పరిపాలన కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ పానుగంటి రవీందర్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## - 9 శాతం వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం

**- ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ బోయినిపల్లి మండలాధ్యక్షులు : అక్కెనపల్లి ఉపేందర్ మాదిగ**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ఉద్యమం ప్రారంభించి మూడు దశాబ్దాలకు పైగా అయిన నేపథ్యంలో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 31 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా 9 శాతం వర్గీకరణ సాధించగలగడం,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల సహకారంతో సాధ్యమైందని,ఈ సందర్భంగా ఆయన ఆదేశాల మేరకు నేడు సోమవారం జూలై 7,ఉదయం 10 గంటలకు బోయినిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడనుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అక్కెనపల్లి ఉపేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి కొంతమంది సామాజికంగా, మరికొంతమంది ఆర్థికంగా విశేషంగా సహకరించి, ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని,మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు, ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల మాదిగ, మాదిగ ఉప కులాల బాంధవులు, సమాజంలోని అన్ని కులాల మండలాధ్యక్షులు,రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ఈ 31వ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్రంలో సమానత్వం, న్యాయం సాధనలో ఒక కీలక మైలురాయిగా నిలిచేలా మనమందరం కలిసి చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ బోయినిపల్లి మండలాధ్యక్షులు అక్కెనపల్లి ఉపేందర్ పేర్కొన్నారు.

## కృష్ణానగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా, : కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ కృష్ణానగర్ కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కృష్ణానగర్ కాలనీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన హౌజింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఉప్పల్ ఎమ్మెల్యేను సైనిక్‌పురిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యేను కృష్ణానగర్ హౌజింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాలనీ సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యుగంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్రమ్‌కుమార్, జైకుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**- యూఎస్ఎఫ్ఐ నాయకులు**




అల్వాల్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాలను రద్దు చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ అన్నారు. ఈ నెల 9న అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం అల్వాల్ పట్టణ కేంద్రంలోని యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ కళాశాలలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి అందరిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను కుదించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## రైలు పట్టాల మధ్యలో పడుకున్న బాలుడు, వేగంగా వెళ్లిన రైలు.. తర్వాత ఏం జరిగిందంటే?

భువనేశ్వర్: రిస్కీ రీల్ కోసం ముగ్గురు బాలురు ప్రయత్నించారు. ఒక బాలుడు రైలు పట్టాల మధ్యలో పడుకున్నాడు. అతడి మీదుగా రైలు వేగంగా దూసుకెళ్లింది. (Boy Lay On Tracks As Train Sped) ఆ తర్వాత అతడు పైకి లేచాడు. ఆ బాలురు సంబరపడ్డారు. వైరల్ అయిన ఈ వీడియో క్లిప్ పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో ముగ్గురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని బౌధ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముగ్గురు బాలురు కలిసి వైరల్ రీల్ కోసం ప్రయత్నించారు. పురునపాణి రైల్వే స్టేషన్‌కు సమీపంలోని దాలుపలి సమీపంలో రైలు పట్టాల మధ్యలో ఒక బాలుడు పడుకున్నాడు. వేగంగా వచ్చిన రైలు ఆ పట్టాలపై దూసుకెళ్లింది. ఆ తర్వాత ఆ బాలుడు పైకి లేచాడు. ఈ రీల్ తీసిన వారంతా సంబరపడ్డారు. కాగా, ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు మైనర్ బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'నేను పట్టాల మధ్యలో పడుకున్నా. రైలు వెళ్తున్నప్పుడు నా గుండె వేగంగా కొట్టుకున్నది. నేను బతుకుతానని ఊహించలేదు' అని ఆ బాలుడు చెప్పాడు. అయితే ప్రమాదకర స్టంట్లు చేయవద్దని యువతను పోలీసులు హెచ్చరించారు.

# భలే రాబడి

## "ప్రైవేటు"లో ఫీజుల దందా

- ప్రైవేటు స్కూల్లో అక్రమాలకు సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులు
- అనుమతులు లేని స్కూల్ లను సీజ్ చేయని విద్యాశాఖ అధికారులు
- విద్యాశాఖ అధికారుల లంచాల దాహానికి భ్రష్టు పడుతున్న విద్యా వ్యవస్థ
- ప్రత్యేక సిలబస్ పేరుతో పుస్తకాల మోత
- ఒలంపియాడ్,ఈ-టెక్నో,ఇంటర్నేషనల్,కాన్సెప్ట్ పేరుతో దోపిడి
- తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు బే ఖాతరు
- ఎంఈఓ, డిఈఓ లపై కఠిన చర్యలు తీసుకుంటేనే వ్యవస్థ బాగుపడేది




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నేటి సమాజంలో విద్యను కూడా వ్యాపారంగా మార్చేశారు. పేద,మధ్యతరగతి వారు "చదువుకొన" లేని పరిస్థితి ఏర్పడింది.పిల్లలకు నాణ్యమైన చదువు కోసం చాలామంది తల్లిదండ్రులు ప్రైవేటు బడులను ఆశ్రయిస్తున్నారు. ఒలంపియాడ్,ఈ-టెక్నో, ఐఐటి,కాన్సెప్ట్, ఇంటర్నేషనల్ తదితరుల పేర్లు పెట్టుకొని వారు వేలకు వేల రూపాయల ఫీజు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు.అన్నీ తెలిసిన విద్యాశాఖ అధికారులు మాత్రం "మామూలు" గా తీసుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు మరుగునపడుతూ ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. విద్యాశాఖ అధికారుల లంచాల దాహానికి అనుమతులు లేని పాఠశాలలు ఎన్నో.? ఇక ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించని పాఠశాలలు అన్ని అన్నట్లు మారింది పరిస్థితి ఇదంతా విద్యాశాఖ అధికారుల ధన దాహానికి నిదర్శనంగా నిలుస్తుంది.
నేడు చదువుపై అందరికీ ఆసక్తి పెరిగింది.తమ లాగా పిల్లలు కష్టాలు పడకూడదని, నాలుగు అక్షరాలను నేర్పిస్తే వారికి మెరుగైన భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రుల ఆశ. తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించడానికి చాలామంది తల్లిదండ్రులు ప్రైవేటు బడులను ఆశ్రయిస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రుల ఆశలను క్యాష్ చేసుకుంటున్నాయి.
అందుకే కార్పొరేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి పూర్తయ్యే లోగా సుమారుగా రూ.15 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు రెక్కలుముక్కలు చేసి కష్టపడి సంపాదించిన సొమ్మంతా పిల్లల చదువుకే చాలడం లేదు. ప్రైవేటు పాఠశాలల దోపిడీని కట్టడి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. చాలామంది పిల్లల చదువు కోసం అప్పుల పాలై ఆస్తులు పోగొట్టుకుంటున్నారు. ఇదంతా కార్పొరేటు మాయ అని చెప్పవచ్చు.ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభించకపోవడం, ప్రైవేట్ బడిలో ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ అలసత్వం వహించడంతోనే ఈ దుస్థితి ఏర్పడుతోంది.

### ఎల్.కే.జీ.కే రూ. 50 వేలు ఫీజు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యా సంస్థలకు పెట్టింది పేరు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడ, హుజురాబాద్, కోరుట్ల, జమ్మికుంట, మెట్ పల్లి, తదితర ప్రాంతాల్లో కార్పొరేట్ విద్యాసంస్థల వారు తమ శాఖలను నిర్వహిస్తున్నారు. వీటి ప్రచార ఆర్భాటం చూసి ఇక్కడ నాణ్యమైన విద్య లభిస్తుందని ఆశతో చాలామంది తమ పిల్లలను ఈ బడుల్లో చేర్పుతున్నారు. ఈ బడులు చేరాలంటే పాఠశాల ఫీజుతో పాటు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్, బ్యాడ్జి, అలాగే బిల్డింగ్ ఫండ్, రిజిస్ట్రేషన్, అడ్మిషన్, రవాణా ఫీజు ఇలా ఎన్నో రకాల ఫీజులను చెల్లించాల్సి వస్తుంది. ఇవన్నీ లెక్కిస్తే కేవలం ఎల్.కే.జీ.కే 50 వేల రూపాయల దాకా ఖర్చవుతుంది. పాఠశాల స్థాయిని బట్టి ఫీజులు ఉంటున్నాయి.కొన్ని కార్పొరేట్ బడుల్లో పదవ తరగతి ఫీజు, పుస్తకాలు రవాణా యూనిఫామ్ అన్నీ కలిపి 1,10,000 దాటుతోంది. విచిత్రం ఏంటంటే చాలా ప్రైవేటు కార్పొరేటు బడులకు గుర్తింపు ఉండదు. అయినా దర్జాగా తరగతులు నిర్వహిస్తారు.

### రకరకాల తోకల పేర్లతో..

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వాహకులు ఫీజు వసూళ్లకు రకరకాల పేర్లు వాడుతారు.ఒలంపియాడ్, ఈ- టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటి,ఇలా రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తున్నారు. పెద్ద మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు సైతం తమ పాఠశాలలోనే కొనాలని ఆదేశిస్తున్నారు. ఆ బడిలో చదవాలంటే వారు చెప్పినట్టు చేయాల్సిందే.! గత విద్యాసంస్థలతో పోలిస్తే ప్రస్తుతం సగటున 25 శాతం ఫీజు పెంచేశారు. పుస్తకాలు, యూనిఫామ్,ఇతర సామాగ్రి ధర కూడా ఇలానే పెంచారు. పాఠశాలలో చేరిన రోజే సగం ఫీజు, రవాణా ఛార్జి చెల్లించాలని నిబంధన విధిస్తున్నారు.

### ఒక్కోబడిలో ఒక్కో సిలబస్..

విద్యాశాఖ నిబంధనల ప్రకారం ప్రతీ పాఠశాలలో ఒకే రకమైన పాఠ్యాంశాలు బోధించాలి. విద్యాహక్కు చట్టం కూడా ఇదే చెబుతోంది. అయితే కార్పొరేట్ విద్యాసంస్థల వారు ఈ నిబంధన తుంగలో తొక్కుతున్నారు.వారు సేప "రేటు" సిలబస్ అమలు చేస్తున్నారు. ఈ సిలబస్ కు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా దొరకవని, వీటితోపాటు నోటు పుస్తకాలు కూడా తమ దగ్గరే కొనే విధంగా హుకుం జారీ చేస్తున్నారు.గతిలేని పరిస్థితిలో వేలకు వేలు వెచ్చించి,పుస్తకాలు వారి బడులలోనే కొనుగోలు చేయాల్సి వస్తోంది.ఇవే పుస్తకాలు పూర్వ విద్యార్థుల నుంచి తీసుకుంటామని వేడుకొన్నా అనుమతించడం లేదు. తప్పకుండా కొత్త పుస్తకాలు కొనుగోలు చేయిస్తున్నారు.

### నిబంధనలకు పాతర..

కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలకు పాతర వేస్తున్నాయి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల నిర్వహణ ఫీజులకు సంబంధించి ప్రభుత్వం జీవో నెంబర్ 91 జారీ చేసింది.ఈ జీఓ ప్రకారం ప్రతీ ప్రైవేటు పాఠశాలలో గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలి. నియంత్రణ కమిటీ (డి.ఎఫ్.ఆర్.సి.) లను నియమించాలి. పాఠశాల గవర్నింగ్ బాడీ ప్రతిపాదించిన ఫీజులను డి.ఎఫ్.ఆర్.సి పరిశీలించి,తుది నిర్ణయం తీసుకోవాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో గరిష్టంగా రూ.24 వేలు, ఉన్నత పాఠశాలలో రూ.30 వేలకు మించి ఫీజులు వసూలు చేయకూడదు. విద్యాహక్కు చట్టం ప్రకారం క్యాపిటేషన్ ఫీజు, డొనేషన్లు వసూలు చేయడానికి వీలులేదు.ఇలా వసూలు చేస్తే అంతకు పదిరెట్లు పాఠశాల యాజమాన్యానికి జరిమానా విధించే అధికారం సంబంధిత శాఖ అధికారులకు ఉంటుంది. పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు, ఇతరత్రా సామాగ్రి విక్రయించకూడదని నిబంధన ఉంది. ఇక విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి తరగతిలో 25 శాతం మందికి ఉచితంగా ప్రవేశం కల్పించాలి. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. వీటిని అమలు చేయాల్సిన అధికారులు ఫీజుల దందాను "మామూలు"గా తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు విద్యా హక్కు చట్టం పై సంపూర్ణ అవగాహన కల్పించి,ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై,మామూళ్లకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## రోడ్డుపై కంకరతో ప్రమాదాలు

- ఆసుపత్రులకు వెళ్లే రోగులు, గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు
- వెంటనే రోడ్డు ను శుభ్రం చేయాలి



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జంబిగద్దె చౌరస్తా వద్ద సిసి రోడ్డు పూర్తయి 10 రోజులైన, కంకరకుప్పలు అలాగే ఉండడం వల్ల కంకర మొత్తం రోడ్డు పై వచ్చి ,ఎన్నో వాహనాలు స్లిప్ అయి పడిపోయి ఎంతోమందికి గాయాలవుతున్నాయని, ఎంతోమంది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. జంబిగద్దె ప్రాంతంలో నున్న ఆసుపత్రులకు వెళ్ళే రోగులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

## కరీంనగర్ జిల్లాలో ఫిట్స్‌వ్యాధి

# నకిలీ ఔషధాల దందా

- ఫిట్స్ (ఎపిలెప్సీ) వ్యాధి సంబంధించి లెవిపిల్-500 ఎంజీ నకిలీ టాబ్లెట్స్ అమ్మకం
- సన్ ఫార్మా కంపెనీ పేరుతో నకిలీ టాబ్లెట్స్ అమ్ముతున్న కొన్ని మెడికల్ ఏజెన్సీలు
- రోగుల ప్రాణాలపై ప్రభావం చూపుతున్న నకిలీ ఔషధాలు
- వేణు మెడికల్ ఏజెన్సీలో 107 నకిలీ ఔషదాల స్లిప్స్ సీజ్ చేసిన డ్రగ్స్ అధికారులు : డ్రగ్స్ కంట్రోల్ ఏడీ శ్రీనివాసులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ




**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** కమీషన్ కక్కుర్తి కోసం కొన్ని ఏజెన్సీలు, వేణు మెడికల్ ఏజెన్సీ గుట్టుగా చేస్తున్న ఈ దందా వెలుగులోకి రావడం సంచలనం రేగింది. కరీంనగర్ జిల్లాలో నకిలీ మందుల మాఫియా బయట పడింది. హైదరాబాద్‌లోని ఒక ఫార్మా కంపెనీకి చెందిన ఆథరైజ్డ్ మెడిసిన్ మరో కంపెనీ నుంచి రావడాన్ని గుర్తించిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు కరీంనగర్‌లోని వేణు ఏజెన్సీలో సీజ్ చేయడం కలకలం రేపింది. హైదరాబాద్‌కు చెందిన సదరు అసలు ఫార్మా కంపెనీ ఫిర్యాదుతో కేసు కూడా నమోదు చేశారు. సీజ్ చేసిన మందులను సోమవారం కోర్టుకు అప్పగిస్తామని డ్రగ్ కంట్రోల్ ఏడీ మర్యాల శ్రీనివాసులు తెలిపారు.

కమీషన్ కోసం కక్కుర్తి పడుతున్న కొన్ని ఏజెన్సీలు గుట్టుగా చేస్తున్నఈ దందా వెలుగులోకి రావడం సంచలనం రేగింది. ఫిట్స్ (ఎపిలెప్సీ) వ్యాధిగ్రస్తుల కోసం తయారు చేస్తున్న లెవిపిల్-500 ఎంజీ ట్యాబ్‌లెట్స్‌ను అస్సోంకు చెందిన సన్ ఫార్మా కంపెనీ తయారు చేస్తోంది. ఇదే లేబుల్, ఇదే పేరుతో మరో కంపెనీ నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు, ఇవి కరీంనగర్‌లోనూ విక్రయిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్ కంట్రోల్ అధికారులు వేణు ఏజెన్సీలో లభించిన 107 నకిలీ స్లిప్స్‌ను సీజ్ చేసినట్లు, ఏజెన్సీపై కేసు నమోదు చేసినట్లు డ్రగ్స్ కంట్రోల్ ఏడీ శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ తెలిపారు. వీటిని కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు

# పోలీసులు బందోబస్తు ఇవ్వరా.?

Greater Hyderabad Municipal Corporation

### టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల పై చేస్తున్న ఆరోపణలు నిజమా.?

- అక్రమ నిర్మాణాలపై అధికారుల మాటలే వేరయా
- జిహెచ్ఎంసి, పోలీస్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేదా.?
- పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేకుంటే పోలీసులే సహకరిస్తా లేరా.?
- బందోబస్తు ఇవ్వడం లేదంటూ నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు
- పోలీసు శాఖలో సిబ్బంది, అధికారుల కొరత ఉందా.? అడగగానే బందోబస్తు ఎందుకు ఇవ్వరు.?
- పోలీస్ స్టేషన్ లలో ఎస్ హెచ్ ఓ ల నిర్లక్ష్యమా.? కమిషనర్ దృష్టి దృష్టి సారించేనా.?

**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అక్రమ నిర్మాణాలకు కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా మున్సిపల్ శాఖ కమిషనర్ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలకు కొదవలేదని ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు లోకల్ నాయకుల అండదండలతో టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసినది ముట్ట చెప్పి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కోర్టులో కేసు వేసి అక్రమ నిర్మాణాలను తొలగించమని కోర్టు ఆదేశం జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు పోలీసు అధికారులు సహకరించడం లేదని అడగగానే బందోబస్తు ఇవ్వకుండా నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆరోపణలు చేయడం నిజమా.? మరి దీనిపై పోలీసు శాఖ ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదు. గ్రేటర్ హైదరాబాదులో ఏ కార్యక్రమం జరిగిన బందోబస్తుతో పోలీసులు బలగాలు కనిపిస్తాయని కానీ హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం కాని పరిస్థితి. అక్రమ నిర్మాణాలను కూల్చివేతలకు జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేక నిజానికి పోలీసులు బందోబస్తు ఇవ్వకుండా జిహెచ్ఎంసి అధికారులకు సహకరించడం లేదా అన్నది అయోమయంగా మారింది. కూల్చివేతలకు బందోబస్తు ఇవ్వద్దని పోలీసులపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కారణమా.? పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన జోనల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లు పట్టించుకోవడంలేదని వీళ్ళ నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. పోలీసులు సహకరించడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది చెప్పడం విడ్డూరంగా ఉందని, గ్రేటర్ హైదరాబాదులో పోలీసులకు కొదవలేదని ఎక్కడ అన్యాయం అక్రమం జరిగినా పోలీసులు వాటిపై చర్యలు తీసుకోవడంలో ముందుంటున్నారు అలాంటిది అక్రమ నిర్మాణాలకుల్చివేతకు నలుగురు సిబ్బందిని ఇవ్వడం లేదన్న ఆరోపణలు ఎంతవరకు సమంజసము పోలీసు బాసులకే తెలియాలి. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు ముట్ట చెప్పడంతో అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే పోలీస్ సిబ్బంది మాకు సహకరిస్తాలేరని బందోబస్తు ఇవ్వడం లేదని ఉన్నత అధికారులకు తెలిపినప్పుడు ఉన్నత అధికారులు పోలీసు శాఖ ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు తీసుకుపోవడం లేదు. అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులకు ప్రమోషన్లను ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లక్షలలో ప్రభుత్వం ఇచ్చే జీతాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు సరిపోవటం లేదా.? టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక్కొక్క చైన్ మెన్ కోట్లకు పడగలేతారు అనడంలో అతిశయోక్తి లేదు. అక్రమ నిర్మాణాల వసూళ్ల కోసం టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వచ్చిన అలాంటి వారిపై జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాల కంటే అక్రమ నిర్మాణదారులు ఇచ్చే సంపదే టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి కోట్లల్లో ఉండడంతో అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని అక్రమ నిర్మాణదారుల వద్ద తీసుకున్న సొమ్ముకు కాపలాగా ఉండడానికే అక్రమ నిర్మాణాలను కూల్చకుండా కాపాడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎస్ హెచ్ ఓ లు సహకరించడం లేదని తెలుపుతున్నారని, పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణదారులు బిల్డర్లు ఇచ్చే సొమ్ముతో టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లు సంపాదిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే అధికారులపై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

TELANGANA POLICE
Duty Honour Compassion

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588